17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 22 నవంబర్ 2023
పేజీలు : 17

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



పరిగి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ఃఅసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పిఓలు, ఏపిఓ పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మిగతా 3లో

## రాష్ట్రంలో అధికారం చేపట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

### బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా మేడ్చల్‌లో గెలిచేది నేనే : మంత్రి మల్లారెడ్డి





మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ మండలంలోని బండమాదారం, నూతన్ కల్, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, లింగాపూర్, బర్మాజిగూడ గ్రామాలలో మంత్రి మల్లారెడ్డి ఎన్నికల పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలకు వెళితే బోనాలతో, హారతులతో తనకు ఘనంగా స్వాగతం పలుకుతున్న మహిళలకు మల్లారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లి చూసిన ప్రజలకు కాలికి మట్టి అంటకుండా సీసీ రోడ్లు, అంతర్గత మురికి కాలువలతో పాటు ఆలయాల మరమ్మతులు, వివిధ కులాలకు కమ్యూనిటీ భవనాలను ప్రభుత్వ నిధులచే కాకుండా స్వంత నిధులను వెచ్చించి అభివృద్ధి చేసిన విషయం అందరు గమనించాలని ఆయన ప్రజలను కోరారు. మిగతా 3లో

## అభివృద్ధికి ఓటేద్దాం...

### అరాచక శక్తులను ఓడిద్దాం...

### మంచిరెడ్డి కిషన్ రెడ్డి



తుర్కయంజల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21)

అభివృద్ధికి ఓటేద్దాం... అరాచక శక్తులను ఓడిద్దాంఅని టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిమంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్, మునగనూర్, తొర్రూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. మిగతా 2లో



## రాజేంద్రనగర్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం...

### గడప గడపకు కస్తూరి నరేందర్ ప్రచారం...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ నియోజకవర్గంలోని ఎ వి ఎస్ కాలనీ, హనుమాన్‌నగర్, ఎన్ఐఆర్‌డి కమాన్, బుద్వేల్‌లో జోరుగా నాయకులు, స్థానికులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఈ సారి ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మిగతా 2లో

## బీజేపీ,కాంగ్రెస్‌లు గిరిజన వ్యతిరేకులు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,కందుకూర్ మేజర్ న్యూస్( నవంబరు 21): బీజేపీ,కాంగ్రెస్ లు గిరిజన వ్యతిరేకులని , రెండు పార్టీలకు ఓట్లు వేసి వృధా చేసుకోవద్దని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు మంగళవారం మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ,మన్సాన్ పల్లి ,కొత్త తండా,ఉప్పుగడ్డ తండా,కావలోన్ భాయ్ తండా,మైలార్ భాయ్ తండా,గంగారం తండా,గంగారం, సిరిగిరిపురం, హర్షగూడ ఎన్నికల ప్రచారం నిర్వహిచారు.ఈ సందర్భంగా మహేశ్వరం



నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మట్లాడుతూ...బంజారాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి.గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్ని,తండాలను గ్రామ పంచాయతీ లుగా మార్చి మా గ్రామాల్లో మా పాలన నినాదాన్ని సాకారం చేసాము. మిగతా 2లో

# బీజేపీ,కాంగ్రెస్‌లు గిరిజన వ్యతిరేకులు

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని అన్నారు.కుట్రలు పన్ని రైతుబంధు ఆపేయించిన కాంగ్రెస్ ,మరి పీఎం కిసాన్ సమ్మాన్‌కి ఎందుకు అడ్డుపడలేదు..కాంగ్రెస్ పార్టీ ఆదినుంచీ రైతువిరోధిగా వ్యవహరిస్తోంది .కాంగ్రెస్ అన్నంత పనీ చేసింది. ఇప్పటికే 3 గంటల కరెంటే చాలు అని చెప్తున్న హస్తం పార్టీ అన్నదాతలకు రైతుబంధు, రుణమాఫీ అందకుండా అడ్డుపడింది. రైతుబంధు ఆపాలని ఆ పార్టీ రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొన్న ఈసీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందినల్ల చట్టాలు తెచ్చి ఢిల్లీ శివార్లలో రైతులను నానా తిప్పలు పెట్టిన పార్టీల నాయకులు కూడా నేడు రైతు ప్రభుత్వాన్ని విమర్శిస్తూన్నారు అంటే ప్రజలు అందరూ గమనిస్తున్నారు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజా వ్యతిరేక,రైతు,విద్యార్థి,యువజన,మహిళ వ్యతిరేక బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి.సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు.బీజేపీ,కాంగ్రెస్ లు గిరిజన వ్యతిరేకులు.ఆ పార్టీలకు ఓట్లు వేసి వృధా చేసుకోవద్దు.గిరిజనుల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని ,గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు.అర్హులకు 5లక్షల బీమా.. 93లక్షల కుటుంబాలకు పైగా లబ్ధి, తెల్లకార్డుదారులకు సన్నబియ్యం, ఆసరా పింఛన్ 5,016, దివ్యాంగులకు రూ.6వేలకు పెంపు.రైతుబంధు ఎకరాకు ఏటా 16వేలు, మహిళలకు ప్రతి నెలా భృతి, 400 కి గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు.సొంత జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలు,ఇల్లు కట్టుకోవటానికి 3 లక్షలు గృహ లక్ష్మి పథకాలు ప్రవేశపెట్టాము.బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎవరైనా వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు చెప్తే వెంటనే నిలదీయాలి.బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో ఎలా అమలు చేస్తారు.తమ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించాలని అన్నారు.బంజారాల పెరు మీద ఉన్న బంజారాహిల్స్ లోనే బంజారా భవన్ నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని,పెద్ద ఎత్తున గిరిజన గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగాయని అన్నారు.సేవాలాల్ గారి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సేవాలాల్ భవనానికి రెండు కోట్ల నిధులు కేటాయించి మంజూరు చేశామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమాని,మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.తండాలలో రోడ్లు,నీరు,లాంటి కనీస సౌకర్యాలతో పాటు పంచాయతీ భవనాలు నిర్మించామని తేలిపారు.ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి.ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తాన్నని అన్నారు.ఈ కార్యక్రమాలలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి , ఎంపీపీ సునీత అంధ్యానాయక్,పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ సర్పంచులు సాలి వీరా నాయక్ సురేఖ కరుణాకర్ రెడ్డి అరుణ రమేష్ నాయకులు చంద్రయ్య యా గ్రామాల సర్పంచ్లు,,పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటేద్దాం...

## అరాచక శక్తులను ఓడిద్దాం...

**మొదటిపేజీ తరువాయి...** గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలో మహిళలు మంగళహారతులతో, అడుగడుగున బ్రహ్మరథం పట్టారు, పెద్ద ఎత్తున పట కులు పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ: ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డిరంగారెడ్డి మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తారన్నారు. గత పాలకుల హాయంలో గ్రామాలు చెందలేదు అన్నారు. కెసిఆర్ పాలనలో మున్సిపాలిటీలుగా ఏర్పడిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడు తు న్నాయన్నారు. ఎంకెఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇప్పించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా యువతి యువకులకు కొంగరకలాన్ సమీపంలో నిర్మిస్తున్నటువంటి పాక్స్‌కాన్‌కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించేందుకు తానే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కుఓటు వేస్తే చివరికి మిగిలేది కన్నీలేనని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, జిల్లా రైతు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, వేముల స్వాతి, కొంద్రు మల్లేష్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, తుర్కయంజాల్ సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడ ముత్యంరెడ్డి, నాయకులు కందాడి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాల శాఖ మాజీ డైరెక్టర్ ఏనుగు ఆనంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నల్లవోలు ప్రభువు వర్ధన్ రెడ్డి., మునుగనూర్ మాజీ ఎంపీటీసీనక్క రమేష్ గౌడ్, చెవుల దశరథ, కాకుమన్ చిన్నయ్య, గుండ్లరాజిరెడ్డి, మర్రి సంపతీశ్వర్ రెడ్డి. బొడ్డు శ్రీనివాస్,బండికంటి రమేష్ మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధితుడికి ఎమ్మెల్సీ సమకూర్చిన రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేత

**-కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి సర్పంచ్ పరామర్శ - ఆర్థిక సహాయం అందజేత -భాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : గ్రామ సర్పంచ్ పులికంటి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి పొందుతున్న మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దండేకార్ టేకోజీని మంగళవారం గ్రామ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా టేకోజీ గాయపడడంతో ఆయన కుటుంబీకులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు ఇటీవలే బ్రాహ్మణపల్లి గ్రామాన్ని సందర్శించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు, కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి సర్పంచ్ లక్ష్మయ్య వివరించడంతో స్పందించిన ఆయన 10వేల రూపాయల ఆర్థిక సహాయం సమకూర్చారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ లక్ష్మయ్య బాధిత కుటుంబీకులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టేకోజీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, జెల్ల లక్ష్మయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలమల్ల ఇంద్రారెడ్డి, జెల్ల యాదయ్యగౌడ్ (సి.ఎం), జెల్ల కొండల్‌గౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాజగోని అంజియాదవ్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం...



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. మహిలలకు ఖచ్చితంగా పూర్తిగా ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. జాబ్స్ లేక ఎంతో మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, కాంగ్రెస్ రాగానే జాబ్ క్యాలెండ్ రిలీజ్ చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఓడించడమే ధ్యేయంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రజలకు మంచి చేయడంలో ఎప్పుడు ముందుంటామని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మైసిగండి మైసమ్మ ఆలయ హుండీకి రూ.8.67లక్షల ఆదాయం

**అమ్మవారి హుండీ లెక్కింపును పర్యవేక్షించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇ.ఓ, ఫౌండర్ ట్రస్టీలు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉదయం 10గంటలకు ఆలయ ప్రాంగణంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దేవాదాయధర్మాదాయశాఖ తూర్పు విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రణిత్ హాజరై ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలతలతో కలిసి హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈసందర్భంగా గడిచిన 54రోజులకు గాను అమ్మవారి హుండీకి 8లక్షల 67వేల285 రూపాయల ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహణాధికారిణి స్నేహలత తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్.పి భాస్కర్, వి. అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్, ఆలయ ఉద్యోగులు బి.చంద్రయ్య, కృష్ణయ్య, బోడియానాయక్, జి. రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, పత్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం చూపు బీజేపీ వైపే

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**

**హైకోర్టు న్యాయవాదుల జేఏసీ శ్రీరాములన్నకు మద్దతు**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు21): మహేశ్వరం ప్రజల చూపు బీజేపీ వైపు ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ లో లక్ష్మీనగర్, ఎస్‌బిఐ కాలనీ, విజయపురి కాలనీ, చావిడి కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఆరుట్ల సురేష్, బాణాల ప్రవీణ్ సహా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం కందుకూర్ మండలం జైత్వారం, తిమ్మాపురం, దెబ్బడగూడ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, కన్వీనర్ ఏల్మేటి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అందెల శ్రీరాములు యాదవ్.తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ జేఏసీ సభ్యులు అందెల శ్రీరాములును కలిసి మద్దతు తెలిపారు. బీసీ ముఖ్యమంత్రి, బీసీ అభ్యర్థికి ఇవ్వటం వల్ల బీజేపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు దేశ ప్రధాని నరేంద్రమోడీ గారు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని.. అందువల్ల ఎస్సీ, బీసీలందరూ శ్రీరాములుకు ఓటు వేసి అత్యధిక మేజార్టీ ఇవ్వాలని కోరారు న్యాయవాదులు.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి



కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్ ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని ఎలాంటి తప్పులు జరగకుండా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా కంగారు పడకుండా జాగ్రత్తగా విధులను చేపట్టాలని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ను నిర్వహించిన తదనంతరం అన్ని క్లియర్ చేసి పోలింగ్ ను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముందుగా జెడ్పిహెచ్ఎస్ లో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ



శిక్షణ తరగతులకు హాజరైన పిఓ,ఎపిఓలు.

కార్యక్రమంలో పరిగి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విజయ కుమారి, మ్యాన్ పవర్ నోడల్ అధికారి దీపా రెడ్డి, డిహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అధికారం చేపట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

## మంత్రి మల్లారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అర్హులైన వారికి ఆసరా పెన్షన్లను రెండు వేల నుండి రూ. ఐదు వేల వరకు పెంచుతూ గొప్ప నిర్ణయం తీసుకున్నారని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు. అంతే కాకుండా రైతులకు వ్యవసాయ సాగుకు పెట్టుబడి కింద ఎకరానికి రెండు పంటలకు కలిపి రూ.16 వేలకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ఆయన చెప్పారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా డబ్బులు వేయడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి తెలియజేశారు.

**రాష్ట్రంలో తిరిగి అధికారం చేపట్టేది కేసీఆర్ ప్రభుత్వమే:**

రానున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలకు 105 స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకొని సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తూ అందరూ బాగుండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి అందేలా కృషి చేశారని మంత్రి కొనియాడారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 400లకే వంటగ్యాస్ సిలిండర్ అందించి పేద మహిళలకు ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుందని మంత్రి మల్లారెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన మేడ్చల్ ఎమ్మెల్యే నేనే:**

మేడ్చల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఓడించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్ని కుట్రలు పన్నిన చివరికి ఎమ్మెల్యేగా గెలిచేది నేనేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మొహం చాటేశారని ఆయన ఎద్దేవా చేశారు. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ఒక్కనాడు కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని, అభివృద్ధి గురుంచి అసలే పట్టించుకోలేదని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. దీంతో పాటు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన వనరులను ఇవ్వకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని కార్మిక మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు వంటగ్యాస్ సిలిండర్లను కొనలేక ఇబ్బంది పడుతున్న పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఉచితంగా నాలుగు వంటగ్యాస్ సిలిండర్లలను పంపిణీ చేస్తామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. గతంలో రూ.500కే ఉన్నటువంటి వంట గ్యాస్ సిలిండర్ ధరను ఈ రోజు రూ.1200లకు పెంచిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికే దక్కిందని ఏ మొహం పెట్టుకొని బీజేపీ నాయకులు ప్రజల్లోకి వస్తారని ఆయన ప్రశ్నించారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే రానున్న 5 సంవత్సరాలు మీకు కాపల కుక్కల సేవలు అందిస్తానని మంత్రి మల్లారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, జడ్పీటీసీ అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నారెడ్డి నందారెడ్డి, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమ్మగారి విజయానంద రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నూతన్ కల్ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల కవిత జీవన్, బండమాదారం గ్రామ సర్పంచ్ సామల శ్యామలప్రభాకర్ రెడ్డి, కోనాయిపల్లి గ్రామ సర్పంచ్ గుంటి శేఖర్, మైసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మల్లిగారి కరుణాకర్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ బైరి లక్ష్మిసంజీవయ్యలతో పాటు డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జేకే శైలజహరినాథ్, మాజీ సర్పంచ్లు వీర్లపల్లి రాజమల్లారెడ్డి, అప్పమ్మగారి జగన్ రెడ్డి, నాయకులు వీర్లపల్లి భాగ్యరెడ్డి, దాత పాండు, యూనిస్ పాషా, కోనాయపల్లి గ్రామ సీనియర్నాయకులు గుంటి కుమార్, గ్రామ అధ్యక్షులు గుంటి దీపక్, వార్డు సభ్యులు గడ్డం నవీన్కుమార్, జీవన్, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సింహాల్ యాదవ్ లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

Name of Election: **LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **83 - KALWAKURTHY**

**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w, 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheat-ing and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

# కందనెల్లి ఎస్సార్ పెట్రోల్ బంక్‌లో మోసం...

- లీటర్ పెట్రోల్ కు 40 మిల్లీ లీటర్ల పెట్రోల్ దోపిడీ
- మోసాన్ని కనిపెట్టిన కందనెల్లీ గ్రామ యువకులు
- వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు దిగిన యజమాని
- ఆర్‌డిఓ మరియు పెద్యేముల్ తహశీల్దార్, తూనికలు కొలతల శాఖ కు ఫిరియాదు చేసిన యువకులు




మోసం జరిగిన ఎస్సార్ పెట్రోల్ బంక్ ఇదే.

పెద్దేముల్,మేజర్న్యూస్(నవంబర్21)ః పెద్దేముల్ మండల పరిధిలోని కందనెళ్ళీ గ్రామంలో గల ఎస్సార్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ వొక లీటరు కు గానూ 40 మిల్లీ లీటర్ల పెట్రోల్ తక్కువగా వొస్తుందని,కందనెళ్ళీ గ్రామానికి చెందిన నితిన్ కుమార్ అనే యువకుడు ఒక లీటర్ పెట్రోల్ బాటిల్ లో వేయించు కోగా,తక్కువగా వొచ్చింది,ఆ యువకుడు అనుమానం వొచ్చికచ్చితంగా నిలదీయడం తో అసలు బండారం బట్టబయలు అయింది.దీంతో యువకుడు గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో మీ పై కేసు పెడతాము అని మీకు దిక్కున్న చోట చేపుకొండి అని బంక్ యజమాని ఫోన్ లో బెదిరింపులకు దిగినట్లు యువకుడు వెల్లడించాడు.గ్రామస్థులు కొందరు మీడియా వారి ఎదుట మళ్ళీ 500 మిల్లీ లీటర్ల పెట్రోల్ కొట్టించగా సుమారు 30 మిల్లీ లీటర్ల పెట్రోల్ తక్కువగా రావడంతో అందరూ కలిసి ఆర్ డి ఓ ,మరియు ఎం ఆర్ వో కు,తూనికలు కొలతల శాఖ అధికారులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సంబతిత అధికారులు మామూళ్ల మత్తులో ఇలాంటి పెట్రోల్ బంక్‌ల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కై నా సంబతిత అధికారులు ఇలాంటి మోసాలపై దృష్టి సారించి,ప్రజల సొమ్మును దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



కొలతల్లో తేడా.

**FORMAT C-1**
(for candidate to publish in Newspapers, TV)
**Declaration about criminal cases**

(As per the judgment dated 25th september, 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 536 of 2011 (Public interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

**Name and address of Candidate : KORANI SAYANNA RATNAM S/o Late KORANI SAYANNA**
H.No.4-90, Kethireddypally Village, Moinabad Mandal, RangaReddy District, Telangana State.

**Name of Political Party : BHARATIYA JANATA PARTY (BJP)**
Name of Election: **Legislative Assembly Elections (MLA)**
Name of the State : **Telangana**
*Name of Constituency: **CHEVELLA (53)**

**I, KORANI SAYANNA RATNAM** a candidate for the above mentioned election, declare for public information the following in details about my criminal antecedents:

| S. No. | (A) Pending Criminal Cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|
| | Name of Court case No & sta-tus of the case(s) | Section of the Acts concerned & brief Description of offence(s) | Name of court &date (s) of order(s) | Description of offence(s) &punishment Imposed. | Maximum punishment Imposed. |
| 1 | OMCA NO 27/2013 1ST CIVIL JUDGE JD Dharmabad, Nanded District, Maharashtra. | 353,324,332,336, 337,323,504,506, 109 AND 34IPC Allegation that the accused, along with others with common intention abused in filthy words (in telugu and english to police person duty) | Nil | Nil | Nil |

## బీఆర్ఎస్ పాలకులు శంషాబాద్‌కు చేసిందేంటో చెప్పే ధైర్యముందా...?

-రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి



శంషాబాద్, మబేజర్‌న్యూస్ (నవంబర్ 21) : ఎన్నిల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి శంషాబాద్ మున్సిపల్ సిద్ధాంతి కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్శమించి సిద్ధాంతి యాదవ బస్తీ రైల్వేగేటు నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు శంషాబాద్ మున్సిపల్ పరిధిలో కాపుగడ్డ, జెండా చౌరస్తా, ఓల్డ్ పోలీస్టేషన్, శివాజీ బస్తీ, కీజీగల్లీ, గొల్లపల్లి రోడ్డు మీదుగా పోచమ్మ గడ్డ వరకు వందలాది కార్యకర్తలతో మెగా రోడ్డుషో నిర్వహించి ఓల్డ్ పోలీస్టేషన్ వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంషాబాద్ బస్టాండు వేదికగా ఆయన మాట్లాడుతు... ఈ బీఆర్ఎస్ పార్టీ పాలకులు శంషాబాద్‌కు చేసిందేంటో చెప్పే ధైర్యముందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకుల కార్యరక్తల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండ పోయింది కనిపిస్తే కబ్జాచేయడం తప్ప మరోపని లేదన్నారు. బీఆర్ఎస్ పథకాల పేరుతో ప్రజలను ముఖ్యమంత్రి మరోసారి మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. శంషాబాద్ ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగాలేరు ఈసారి ప్రజలు చైతన్యవంతులైయ్యారు మాయ పథకాలకు మోసపోరన్నారు. తెలంగాణలో అమలౌతున్న ప్రతీ పథకం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈరోజు నరేంద్రమోదీ పేదలకు ఐదేళ్లపాటు ఉచిత భియ్యం అందిస్తున్నారన్నారు.



ప్రజలు తెలంగాణ అభివృద్ధి కావాలంటే బీజేపీ కమలం పువ్వు గుర్తుకే మీ అమూళ్యమైన ఓటేసి మీ తమ్ముడు తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని పిలునిచ్చారు. అనందరం మధురానగర్, రాళ్లగూడ, మీదుగా రోడ్డుషో నిర్శమించారు మహిళలలు మగళ హారతులు పడుతూ ఘన స్వాగతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నందకిశోర్, టౌన్ అధ్యక్షులు దేవేందర్, బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

**నర్సంపల్లి జి.పి పరిధిలోని మూడు గిరిజన తాండాలకు చెందిన 50మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లోకి : వివరాలు వెల్లడించిన బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21):మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండ, జాల్వంపుతాండ, చెట్లగుట్టతాండలకు చెందిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం నర్సంపల్లి బిఆర్ఎస్ నాయకులు నేనావత్ దస్రునాయక్, రాంరెడ్డిల ఆధ్వర్యంలో కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సమక్షంలో భారత రాష్ట్రసమితిలో చేరినట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తిలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్‌లో చేరినవారికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గులాభి కాండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించినట్లు జైపాల్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో అమలుచేసిన వందలాది సంక్షేమ, అభివృద్ధి పథకాలు యావత్ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని, అన్నివర్గాల ప్రజల ఈ ఎన్నికల్లో కల్వకుర్తితో పాటు తెలంగాణలోని 105 స్థానాల్లో బిఆర్ఎస్‌ను ఆదరించి గెలిపించడంతో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసినట్లు జైపాల్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గిరిజనతాండల కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తిలో కారు గుర్తుకు ఓటేసి గెలిపించేందుకు ప్రజలను చైతన్యంగావిస్తామని తెలిపారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులతో పాటు ఆయా తాండాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని ఏమిరెడ్డి తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో బీజేపీ ప్రభంజనం

-నోముల దయానంద్ గౌడ్ కు ప్రజల బ్రహ్మారథం



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ 21 : ఇబ్రహీంపట్నంలో బీజేపీ ప్రభంజనం కొనసాగుతుంది. అడుగడుగున బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. మంగళవారం నియోజకవర్గంలోని యాచారం మండలం మొండి గౌరెల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మంతన్ గౌరెల్లి, తుమ్మలోన్ గూడ, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, మేడిపల్లి తదితర గ్రామాల్లో బీజేపీ ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ హామి ఇచ్చి విస్మరించాడన్నారు. ప్రతి దళిత కుంటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. 2లక్షలు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలు దోపిడి పాలన సాగుతుందన్నారు.బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను,సామాన్యులను దృష్టిలో ఉంచుకొని మానిఫెస్టో రూపొందించిందని, విద్యా వైద్యానికి పెద్దపీట వేసిందని అన్నారు. మ్యానిఫెస్టోలోనిఅంశాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు.రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఈతొమ్మిది సంవత్సరాలలో జరిగిన అవినీతిమొత్తం బయటపడుతుందని తెలిపారు. ఈబీఆర్ఎస్ ప్రభుత్వంలో నీళ్లు లేవు, నిధులు,లేవు నియామకాలు లేవు. బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ ఓటు వేయకపోతే పెన్షన్ రాదని, రైతుబంధు ఆపేస్తామని ప్రజలను భయభ్రాంతులకుగురిచేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకివచ్చాక మానిఫెస్టో లో రూపొందించినఅంశాలన్నింటిని అమలుపరుస్తామని తెలిపారు. నిరంకుశ, నియంత పాలనకు చరమగీతం పాడి ప్రజలు బీజేపీ కి పట్టం కట్టాలన్నారు.

రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొప్పు బాషామాట్లాడుతూ

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోఎలుగుబంటి జొరబడిందని, అది భూముల్నిమింగేస్తుందని తెలిపారు. మూడుసార్లు అవకాశమిస్తే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఏ అభివృద్ధిచేయలేదని, అందుకే నియోజకవర్గంలో ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగతంలో అధికారంలో ఉన్నప్పుడు మలక్‌పేట్ నుండి పెద్దఅంబ ర్ పేట్ వరకు భూముల్ని కొల్లగొట్టాడని విమర్శించారు. మచ్చలేని నాయకుడైన నోముల దయానంద్ గౌడ్ నిగెలిపించుకుందామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఫోరెడ్డి నర్సింహా రెడ్డి,ఎంపీపీ కొప్పు సుకన్య, మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్, సర్పంచ్ దేరంగుల రాజు, బీజేపీ రాష్ట్రనాయకులు కొండ





మధుకర్ రెడ్డి, దేశిడి రమేష్, కాకులారం గణేష్, నక్క శ్రీనివాస్ యాదవ్, వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ వినోద్ కుమార్, గోగికార్ రమేష్, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం కోట్లాడిన వారిపై కేసులుంటాయి

**-ప్రజలను మెప్పించి ఓట్లు అడగాలి -డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) ః ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం కోట్లాడే వారిపై కేసులు ఉంటాయని డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి అన్నారు. మంగళవారం చేవెళ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రజల కోసం కోట్లాడేవారిపై కేసులు ఉంటాయని, కాంగ్రెస్ అభ్యర్థిపై 11కేసుల్లో శిక్ష పడ్డ కేసులు లేవని తెలిపారు. భీం భరత్‌పై కేసులున్నాయని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేయడం సిగ్గుచేటాన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలని, ప్రజలను మెప్పించి ఓట్లు అడగాలని సూచించారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చెప్పుకుని ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ హయంలో టీటీడీ బోర్డు మెంబర్‌గా ఉన్న కాలె యాదయ్య టికెట్లు, లడ్డూలు, కంది పప్పు అమ్ముకున్న కేసులున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి వెంచర్‌లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు విల్లాలు ఉన్నాయన్నారు. సైకిల్ మోటర్ లేని వ్యక్తి విమానం కొనేస్థాయికి ఎదిగడని తెలిపారు. చేసిన పనులు చెప్పుకుంటూ ఓట్లు అడగాలని ఇతరులపై కేసులున్నాయని చెప్పుకుని ప్రచారం చేయడం సిగ్గుచేటాన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లేష్,అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి మల్గారి కార్తీక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ కృష్ణగౌడ్, నాయకులు శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

● పాలు పోసి పెంచిన పాము నన్నే కాటేయాలని చూస్తుంది ● బీఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు ● చేతి గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి ● గెలిచిన తర్వాత అభివృద్ధి విషయంలో నన్ను నిలదీయండి ● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ● ప్రచారంలో ప్రసాదన్నకు జేజేలు పలుకుతున్న మొమిన్‌పేట మండల జనం



ప్రచారంలో మాట్లాడుతున్న ప్రసాదన్న

మొమిన్‌పేట,మేజర్‌న్యూస్(నవంబర్21):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం జోరుగా నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం మోమిన్‌పేట్ మండలంలోని బాల్‌రెడ్డిగూడ, చీమల్‌దరి, చక్రంపల్లి, దేవరంపల్లి, టేకులపల్లి, ఎన్కతల, మక్తతాండ, సుద్దోదుక తాండ,రాంనాథ్ గుడుపల్లి, గోవిందపూర్, మల్‌రెడ్డిగూడ,అమ్రదిఖుర్ద గ్రామాల్లో 6 గ్యారంటీ ల పైన గ్రామాల్లో ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు.వివిధ గ్రామాల్లో ఆయనను గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తను పాలు పోసి పెంచిన పాము నన్నే కాటేయాలని చూస్తుందని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ పామును చీమలు పట్టి చంపినట్లు చేస్తామని చీమల్‌దరి నర్సింహ్మారెడ్డిని ఉద్దేశించి ప్రసాద్ కుమార్ ఘటూ వ్యాఖ్యాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్. రూ.500 కే అందిస్తామని అన్నారు. కెసిఆర్ గత ఎన్నికల్లో కల్లి బొల్లి మాటలు చెప్పి గెలిచి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యాడు అన్నారు. కానీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రం ఏ గ్రామంలో ఇవ్వలేదన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగం ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాట తప్పడని, ఇలాంటి ముఖ్యమంత్రికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తామని హామి ఇచ్చారు.మాయ మాటలు చెప్పి రెండుసార్లు అధికారం కైవసం చేసుకున్న కెసిఆర్ ఈ పదేళ్లలో ఇండ్ల స్థలాలు కానీ ఇండ్లు కానీ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, నాయకులు మహేందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేందర్, మాజి ఎంపీపీ ఓగ్గు మాలయ్య,మానేయ్య యాదవ్ ,బాల్‌రెడ్డి,భుజంగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి,చంద్రన్న, విజయ్, బాబుమహంత్ స్వామి, సిరాజుద్దీన్, రవి,సురేందర్, పి.మల్లారెడ్డి,రామకృష్ణారెడ్డి,మహేందర్ చారి,నర్సింలు, బాగ్దాద్,ఏ రాజ్ పాషా, హాజీ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్‌కుమార్ గజమాలతో సత్కరిస్తున్న నాయకులు,కార్యకర్తలు.





## కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి

★ కర్నాటక రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్



రావుల్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కర్నాటక రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 21): కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని కర్నాటక రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్ అన్నారు. మంగళవారం కొడంగల్ మండల పరిధిలోని రావుల్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటి పథకాలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని, ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రూ.2500, రైతు భరోసా ద్వారా ప్రతీ ఏటా రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి ద్వారా ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణా నికి రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత ద్వారా ప్రతీ నెలా రూ.4వేలు పింఛన్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య బీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, టీపీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, సర్పంచ్ రమేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వందలాది మంది ముదిరాజ్ యువకులు

● ఎమ్మెల్యే నియంతృత్వ పోకడలతోనే ఆ పార్టీకి గుడ్ బై
● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



యువతను పార్టీలోకి స్వాగతిస్తున్న మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 21): తాండూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే, ఈ ప్రాంతం ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డితోనే సాధ్యం అవుతుంది అని పలువురు ముదిరాజ్ యువకులు పేర్కొన్నారు. తాండూరు టౌన్‌లోని ఆదర్శ నగర్, యాలల మండలం బండ మీద పల్లీ గ్రామానికి చెందిన వందలాది మంది యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సమక్షంలో మంగళవారం నాడు తాండూరులో కాంగ్రెస్ పార్టీలా చేరారు.

ముదిరాజ్ యువ నాయకుడు నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నియంతృత్వ పోకడలతోనే ఆ పార్టీకి గుడ్ బైబై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నట్లు చెప్పారు. తాండూరు ప్రాంతంకు పట్టిన శనిని వదిలించు కోవాలంటే ఎమ్మెల్యేను ఓడించాలని అయన అన్నారు. ఎమ్మెల్యే మూలంగానే యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారు అని నరేష్ అన్నారు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారికి మనోహర్ రెడ్డి. స్వాగతం పలికారు తాండూరు ప్రాంతం అభివృద్ధికి యువతకు ఉపాధి కల్పించడం కోసం కృషి చేస్తానని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, కాల్వ సుజాత, రాంగోపాల్, శ్రీదర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే

# తాండాలను మరింత అభివృద్ధి చేస్తాం

● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ● వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ నాయక్



ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చందర్ నాయక్.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(నవంబర్21):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన తాండాలను మరింత అభివృద్ధి చేస్తామని వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మర్పల్లి మండలం నర్సాపూర్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, వికారాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్కుమార్ గెలుపొంది మళ్లీ మంత్రి అవుతారన్నారు. గతంలో వికారాబాద్ ఏంఎల్‌ఏగా, మంత్రి గా పని చేసిన ప్రసాద్‌కుమార్ ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజాదరణ ఉన్న ప్రసాద్ కుమార్ అత్యధిక మేజార్టీతో గెలుపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవన్ నాయక్, జాటోవాత్ రవి నాయక్, లక్కీ రాం, శ్రావణ్, భీమ్లా, సర్పంచ్ ధర్మసింగ్, అఖిల్, రవి, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

★ కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకుడు......

మోమిన్‌పేట్ మండల బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు లక్కీ రాం నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రావణ్ నాయకులు వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ప్రసాద్ కుమార్ పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.



ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు.

## ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ బీ.శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 30వ తేదీ నాడు జరగనున్న పోలింగ్‌లో ఓటుహక్కు వినియోగించుటకు అవసరమగు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్ పంపిణీ ప్రక్రియ బుధవారం వరకు చివరిరోజు కావడంతో బీజేఎంసీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వికాస్ నగర్ కాలనీలలో కమీషనర్ బి.శరత్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు పూర్తి చేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని 17 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికలోనూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదల భూములు మాయం

**-ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం -సొసైటి చైర్మెన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదల భూములు లాక్కుంటుందని చేవెళ్ల,ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్ తరపున చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, ఎంకన్నగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.....బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదల భూములు లాక్కుని వ్యాపారాలు చేసుకుంటాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో ఆనందం ఉంటుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదిన్నరేళ్లు గడుస్తున్న గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలుపించుకుంటే ఆరు గ్యారంటి పథకాలతో ప్రజలు ఆనందంగా జీవిస్థారని తెలిపారు. ప్రభుత్వ భూములు అమ్మి ప్రజలకు పథకాలు ఇస్తున్నారే తప్ప అభివృద్ధి పనులు చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి జరగడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని, మళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తాయన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, డి.గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీను, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ఆశోక్, గజ్జెల యాదయ్య, నాయకులు శ్రీశైలం, బ్యాగరి రాములు, సంజీవ, బోజిరెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, కొండన్నోళ్ల రాంరెడ్డి, వై.మల్లేష్, మంగలి కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొత్త బిచ్చగాళ్లు వస్తరు పోతరు పనిచేసేవారిని ప్రజలాదరిస్తారు

**-రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్**



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : శంషాబాద్ మున్సిపల్ పరిధజలోని గొల్లపల్లి, తొండుపల్లి, ఊట్‌పల్లి, ఇంద్రానగర్, కత్వాల్ గూడ, ఆర్బీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ అభ్యర్థి ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడునా ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. రోడ్డుషోలు నిర్వహిస్తు ప్రజల నిద్దేశించి మాట్లాడుతు... తెలంగాణ ప్రజలు పనిచేసేవారికే పట్టకడతారు. ఇవాళరేపు కొత్త బిచ్చగాళ్లు ఓట్లకోసం వస్తారు అవాక్కులు చవాక్కులు పలుకుతారు అవతల పడతారు మల్లీ మీధ్యలో వుండేది మీ ప్రకాశ్ గౌడ్ మాత్రమే న్నారు. ప్రతిపక్షాల మాయలకు ప్రలోభ పడకుండా మీ లమూళ్యమైన ఓటుని కారుగుర్తుపై వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌న్ని గెలిపించాలన్నారు. బీఆర్ ఎస్ ప్రభూత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు పేద ప్రజల పాలిట వరాలు అన్నారు. అందరికీ అన్ని అందుతాయి కొంచం వెనకాముందు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో మీరుకూడ నవతెలంగాణ నిర్మాతలు కావాలంటే కారుగుర్తుపై ఓటేసి గెలించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





# ఇంద్రమ్మ రాజ్యం వస్తేనే పేదలకు మేలు

**-ఇబ్రహీంపట్నంలో విశ్వాసం కోల్పోయిన మంచి రెడ్డి -9 ఏళ్ల మంచి రెడ్డి అవినీతి బాగోతం బయటపెడతాం**

**-హస్తం గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించండి: మల్ రంగారెడ్డి**



తుర్కయంజాల్ మేజర్ న్యూస్( నవంబర్ 21): తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ రాజ్యం వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలంలోని నోముల ,లింగంపల్లి, చిత్తాపూర్, తాళ్లపల్లి గూడా, సీతారాంపేట్, తిప్పాయిగూడెం ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ నాయకత్వంలో అమరవీరుల త్యాగ ఫలితంగా గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అమరవీరుల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. తెలంగాణ నీళ్లు నిధులు నియామకాల నినాదాలతో పని చేసిందన్నారు. కానీ ఏ ఒక్క విద్యార్థికి చదువు అందలేదని.. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని.. నియామకాలు జరగలేదని కెసిఆర్ పై మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కెసిఆర్ తొత్తు లాగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ఆయనకు అభివృద్ధిపై ఆలోచన లేదని మంచిరెడ్డి పై మండిపడ్డారు. ఇంద్రమ్మ రాజ్యంలో ఇండ్లు ప్రతి ఒక్కరికి ఇచ్చామన్నారు. కానీ కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదని సవాలు విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం తప్ప మరొకరు అభివృద్ధి చెందలేదని మండిపడ్డారు. ఇక్కడున్న ఎమ్మెల్యే మాత్రం భూ కబ్జాలు చేసి అవినీతి అక్రమాలతో వేల కోట్ల రూపాయలు సంపాదించారు. టిఆర్ఎస్ పార్టీ పరిపాలన లో ప్రజలు విశ్వాసం కోల్పోయిన సంగతి తెలిసిందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని ఆయనను ఇంటికి పంపే సమయం వచ్చిందని ఎమ్మెల్యేకి సవాల్ విసిరారు. టిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఫార్మ భూములలో వేలాది కోట్ల రూపాయలు అవినీతి చేసి ఓట్ల కోసం పంపకాలు జరుగుతుందన్నారు. డబ్బులు తీసుకొని హస్తము గుర్తుకే ఓటేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రి నిరంజన్ రెడ్డి, జెడ్పిటిసి మర్రి నిత్య, మాజీ ఎంపిటిసి సదానంద్. తదితరులు పాల్గొన్నారు.



## కారు గుర్తుకు ఓటు ఓటెయ్యండి...

# అభివృద్ధికి పట్టాం కట్టాండి

★పరిగి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న మహేష్ రెడ్డి.

దోమ,మేజర్‌న్యూస్(నవంబర్21)ః కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి అభివృద్ధికి పట్టాం కట్టాలని పరిగి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి కోప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా దోమ మండల పరిధిలోని పలు గ్రామలైన కిష్టాపూర్, బుద్లాపూర్, పాలేపల్లి, అయినాపూర్, దోమ పంచాయతీలో భారీ జన సందోహంతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ రెడ్డి మాట్లాడుతూ.... గత యాభై ఐదు సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని,కరువుతో ప్రజలు కొట్టు మిట్టాడుతూ వలసలు వెళ్ళేవారన్నారు. తెలంగాణ రాష్టం,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ ముఖ్య మంత్రి అయ్యాక రాష్ట్రంలో అనేక పథకాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , రైతు బీమా, రైతు బంధు, కెసిఆర్ కిట్టు, ఆసరా పింఛన్లు,ప్రవేశ పెట్టి రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు మన కేసిఆర్ అని కొనియాడారు. పరిగి నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామంలో నైనా బిఆర్ఎస్ చేసిన అభివృద్దె నేటికీ ప్రత్యక్షంగా కనబడుతుందని,కల్ల బొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే అంతే సంగతులు అన్నారు. ఆనాడు హరిశ్వర్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి నేడు మహేష్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఒక మంచి ఆలోచనతో కారు గుర్తుకు ఓటు వేసి ఇటు నియోజకవర్గంలో, అటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల జెడ్పిటిసి నాగారెడ్డి, వైస్ ఎంపిపి గుర్మిట్ కల్ మల్లేశం, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు కుదురుమల్ల రాజిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ మరో నీ బాయ్, గార్లపల్లి మల్లేశం, యశోద తిరుపతయ్య, మామిళ్ళ నరసింహులు, ఎంపీటీసీలు విజయ ఆంజనేయులు, ఆర్ రాములు, మాజీ ఎంపిపి రాజు గోపాల్ చారి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, కోఅప్షన్ మెంబర్ ఖాజా పాషా,కృష్ణరెడ్డి, పోరాటాల రామన్న,బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు.

## చేతి గుర్తుకు ఓటేసి మా నాన్న ప్రసాద్‌కుమార్‌ను గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్ కుమార్తె అనన్య చేతన్
- అత్తెల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనన్య చేతన్



ప్రచారం నిర్వహిస్తున్న అనన్య చేతన్.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్21)ః చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మా నాన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రసాద్ కుమార్ కుమార్తె అన న్య చేతన్ తెలిపారు.మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అత్తెల్లి గ్రామంలో ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించాలి

- ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తాం
- నిరుపేద కుటుంబాలకు ఇండ్లు నిర్మిస్తాం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్ని నాగప్ప
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్21)ః కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున ఇంటిం టి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి గెలిపించేందుకు చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కాలని, కొందరు స్వార్ధపరులు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన వెంబడే మాట తప్పి మోసం చేసిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని అన్నారు.గత పది సంవత్సరాల నుండి యువతకు రాష్ట్రంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన దాఖలు లేవని తెలిపారు.గత పది సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిందని నిరుపేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గుర్తు చేశారు.కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఒక ఇల్లు నిర్మాణం గానీ చేపట్టలేదని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,ప్రసాద్,కొంపల్లి శ్రీనివాస్, కొంపల్లి మల్లేశం, రాసనం వెంకటరెడ్డి, రాసనం మల్ రెడ్డి, బి.వినయ్ కుమార్, అజయ్ కుమార్ కురువ రాములు,తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిరుద్యోగుల ప్రచారం



పెద్దనందిగామలో ప్రచారం నిర్వహిస్తున్న నిరుద్యోగ యువకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 21): టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రె స్ పార్టీ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిరుద్యోగులు ప్రచారం నిర్వహించారు. మంగళవారం కొడంగల్ మండల పరిధిలోని పెద్దనంది గామ తదితర గ్రామాల్లో నిరుద్యోగులు భీమారాజ్, జీ.రాము, కృష్ణ తదితరులు కేసీఆర్ హటావో..నిరుద్యోగిని బచావో అంటూ నినాదాలు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్‌రెడ్డి సీఎం అయితే ఈ ప్రాంతం అన్నీ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌ను వీడి గులాబీ గూటికి...

- బీఆర్ఎస్‌లో చేరిన గోనూర్ గ్రామానికి చెందిన 100మంది ఇతర పార్టీల నేతలు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి
- కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్21)ః తాండూరు మండలం కోనూరు గ్రామానికి చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులు,కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరారు. తాండూరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి, కాంగ్రెస్ కి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరాలని ఉత్సాహంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన శక్తి అన్నారు.తాండూర్ ప్రాంత అభివృద్ధి ముఖ్యమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అందుకే రైతులు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాన్ని నమ్మడం లేదని అన్నారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తాండూరు మండలం గోనూరు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాచనూరు సతీష్, మాచనీరు శివకుమార్, వంకనోళ్ల సంజీవరెడ్డి, డప్పు బాలరాజు, పి.అంతప్ప,ఎం.సునీత, ఎం లక్ష్మమ్మ, వారి అనుచరులు 100 మందికి ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తమురావు,జడ్పీ వైస్ చైర్మెన్ బైండ్ల విజయ్ కుమార్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు.

# అభివృద్ధిని చూసి ఓటు వేసి

# మరోసారి గెలిపించి ఆశీర్వదించండి

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
- మొమిన్‌పేట మండలంలో ఎమ్మెల్యే ఆనంద్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్థులు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్.

మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్(నవంబర్21):అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించి తనను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన దుర్గం చెరువు,మొరంగ పల్లి,చంద్రాయన్‌పల్లి, కాస్లాబాద్,బూరుగుపల్లి,రాళ్లగుడుపల్లి.,లచ్చ నాయక్ తండ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ గ్రామాన పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు ఉంటున్న స్థానిక అభ్యర్థి నైన తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారంటీ లేని గ్యారెంటీ పథకాలతో మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఓటర్స్ వారి మాటలు నమ్మకుండా కారు గుర్తుకు ఓటు



ప్రచారంలో ఆనంద్‌కు గొర్రెపిల్లను అందజేస్తున్న గొల్లకురుమలు.

వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతనని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందంటే కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం అని చెప్పక తప్పదు అన్నారు.ఈ నెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్,మర్పల్లి ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు హరి శంకర్,ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షులు అజీజ్, సర్పంచులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,అంగెరి శ్రీనివాస్ రెడ్డి,అంజయ్య, సావిత్రమ్మ, లలిత,మానేయ్యా ,రాజు,ఎంపిటిసి సభ్యులు కుశాల్ కుమార్, నాయకులు బైండ్ల బిచ్చన్న ,కుమారిగూడెం కృష్ణ ,పాండురంగారెడ్డి, పి.మాల్లరెడ్డి, అనంతయ్య, లక్ష్మయ్య,వరప్రసాద్ రెడ్డి,కిష్టయ్య,మండల తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిద్దాం...

### కాంగ్రెస్ మయా మాటలు నమ్మి మోసపోవద్దు...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 21): మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం అని ప్రకాశ్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ చిత్రపురి కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత తెలంగాణలో పేదరికం తగ్గిందని అన్నారు. ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వడంతో పాటు 24 గంటల కరెంటు సాధించుకొని దేశంలోనె తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని అన్నారు. మరోసారి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కొరారు. చిత్రపురి కాలనీ సిని పరిశ్రమ కుటుంబాలతో మాట్లాడుతూ సినిమాపై ఆధారపడి ఉన్న ఎన్నో కుటుంబాలను కెసిఆర్ ఆదుకున్నారని అన్నారు. మరోక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్‌ని అత్యధిక మెజార్టితో గెలిపించాలని ఆయన కొరారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోస పోతె మొదటికే మోసం చేకూరుతుందని అన్నారు. ఉత్త హామీలు ఇవ్వడం తప్ప కాంగ్రెస్ నెరవేర్చదని తెలిపారు. మాయా మాటలకు మోసం పోతే గోస పడుతాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొణతం లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, మైనార్టి ప్రసిడెంట బషీర్, సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు సీఎం కేసీఆర్ రాక...

- కోస్గి,తాండూరు, పరిగి ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్న సీఎం కేసీఆర్
- సభ ఏర్పాట్లు చేస్తున్న అభ్యర్థులు, నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్( నవంబర్ 21): వికారాబాద్ జిల్లాకు నేడు సీఎం కేసీఆర్ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సీఎం కేసీఆర్ కోస్గి,తాండవారు,పరిగి పట్టణాల్లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో పాల్గొంటారు. మొదటగా సీఎం కేసీఆర్ కొడంగల్ నియోజకవ ర్గంలోని కోస్గి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మధ్యాహ్నం 12:00 గంటలకు నిర్వహించే ప్రజా ఆశీర్వద సభలో పాల్గొంటారు.అక్కడ నుంచి మధ్యాహ్నం 1:30 గంటలకు తాండూర్ కు చేరుకుని పట్టణంలోని విలియం మూన్ గ్రౌండ్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు.అనంతరం అక్కడ నుంచి మధ్యాహ్నం 3:00 గంటలకు పరిగి పట్టణంలోని జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. కోస్గి,తాండూరు, పరిగి ప్రజా ఆశీర్వద సభలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి కావొస్తున్నాయి. ఏర్పాట్లను అభ్యర్థులు పట్నం నరేందర్ రెడ్డి,పైలెట్ రోహిత్‌రెడ్డి,కొప్పుల మహేష్ రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



తాండూరులో సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న అభ్యర్థి,ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

## మీడియా సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

- ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు
- ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్ ల్లతో కలెక్టర్ గౌతం
- ఎంసీఎంసీ, సీ- విజిల్, 1950, గ్రీవెన్స్ సెల్‌ల పని తీరుపై పరిశీలకులు సంతృప్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( నవంబర్, 21): మేడ్చల్ జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి, ఐదు నియోజకవర్గాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయంలో అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన జిల్లా ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్ ల తో కలెక్టర్ గౌతం తన ఛాంబర్లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతవరణంలో జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు పూర్వాగార్గ్, అమన్ మిట్టల్ లు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని పరిశీలించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ఎన్నికల సంఘం రేట్ల ప్రకారం వ్యయం నమోదు, నిర్వహణ, పెయిడ్ న్యూస్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పని తీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును, కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. సీ-విజిల్, గ్రీవెన్స్ సెల్, టోల్ ఫ్రీ నెంబర్లకు వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు.



మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

## వందల కోట్లతో అభివృద్ధి చేసిన

# సభితమ్మను గెలిపించాలి

★ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి



దన్నారం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటిసి

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 21): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకోవాలని జడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధన్నారం గ్రామంలో సబితమ్మకు మద్దతుగా గడప గడపకు ప్రచార కార్యక్రమం లో భాగంగా బొక్క జంగారెడ్డి, సర్పంచ్ శ్రీదేవి శేఖర్ రెడ్డిల ఆధ్వర్యం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేశారని అదేవిధంగా నియోజకవర్గంలో అనేక విద్యాసంస్థలు, ఉద్యోగ కల్పనకు అనేక కంపెనీలు తీసుకురావడం జరిగిందని, భవిష్యత్తులో కందుకూరు ప్రాంతం హైటెక్ సిటీగా మారబోతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలు కోరుకునే విధంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అన్నిరంగాలలో అభివృద్ధి కృషి చేసిన సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరినట్లు జంగారెడ్డి తెలిపారు.కారు...కేసీఆర్ సారు....సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేశ్వరం నియోజకవర్గం సెక్రటరీ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు కంభం కరుణాకర్, సీనియర్ నాయకులు పిట్టల మల్లేష్ ,ఎలుక సంజీవ రెడ్డి ,గుల్వి జైపాల్, పిట్టల బాలరాజ్ ,వర్ర రమేష్, మంద నర్సింహా, ఎదిరే నగేష్, మంద రమేష్, యాదయ్య కడారి పర్వతాలు కె. సోమలింగం, కె. రాజకుమర్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈ లొల్లి తట్టుకోలేమురా నాయనా...

● డీజే సౌండ్‌తో హోరెత్తిస్తున్న ప్రచారాలు
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః ఎన్నికలు వచ్చాయంటే ఏ అభ్యర్థి అయినా తాను పోటీ చేస్తున్న పార్టీ, ఆ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలు, పార్టీ గుర్తు, తన గురించి ఓటర్లకు తెలిసే విధంగా వివిధ రూపాల్లో ప్రచారం చేస్తారు. పోస్టర్లు, బ్యానర్లు, డోర్ టు డోర్ ప్రచారం చేయడం, బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు నిర్వహించడం, వాహనాలకు ఫ్లెక్సీలు కట్టిమైకుల ద్వారా ప్రచారం చేస్తుంటారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మైకుల ద్వారా చేసే ప్రచార సందడి అంతా ఇంత కాదు. ఈ నెల ఆఖరున ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు వివిధ రకాల పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మొన్నటిదాకా మైకుల ద్వారానే ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు ఇప్పుడు డీజేలతో మోత మోగిస్తున్నారు. దీంతో శబ్ద కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోతుంది. ఒకరికి మించి మరొకరు సౌండ్ పెంచి మైకులు, డీజేల ద్వారా ప్రచారం చేస్తున్నారు. రికార్డు చేసిన పాటలను సంబంధిత డీజేలలో వేసి సౌండ్ పొల్యూషన్ కు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మనిషి వినగలిగే దానికంటే ఎక్కువ డేసిబుల్స్ ఉంటే ముందుగా చెవులు పనిచేయకుండా పోతాయి. ఇంకా దాటితే కర్ణభేరి పగిలి రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా వృద్ధులు, గర్భిణీలకు, గుండె జబ్బులు ఉన్నవారికి ప్రమాదమేనని చెబుతున్నారు.

**చట్టం ఏం చెబుతుంది..?:**

హిస్టరీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్, నాయిస్ పొల్యూషన్ రెగ్యులేషన్ కంట్రోల్ చట్టం 2000 ప్రకారం సగటు మనిషి 75 డేసిబుల్స్ సౌండ్ ను మాత్రమే వినగలడు. అంతకంటే ఎక్కువగా ఉంటే తగిన చర్యలు తీసుకోవచ్చని చట్టం చెబుతుంది. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సౌండ్ ను ఇష్టం వచ్చినట్లు (కెపాసిటీకి మించి) వాడినట్లయితే వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆరు నెలల జైలు శిక్ష ఉంటుంది.

**మైకులు పోయి.. డీజేలు వచ్చే...:**

ఎన్నికల సమయంలో కొద్ది కాలం క్రితం కేవలం కరపత్రాలు ముద్రించి.. మౌత్ పబ్లిసిటీ చేస్తూ అభ్యర్థులు ఓట్లు అడిగేవారు. రాను రాను మైకులు, డీజేలు పెట్టి ప్రజలకు ఇబ్బందికరంగామార్చారు. గత ఎన్నికల వరకు కూడా డీజేలకు పెద్ద ప్రాధాన్యం ఉండేది కాదు. ఎన్నికల సందర్భంగా ఏ పార్టీకి చెందిన అభ్యర్థి అయిన ఒక చిన్న వాహనం పెట్టుకుని రెండు మైకులతో సరిపుచ్చుకునేవారు. కానీ ప్రస్తుత ఎన్నికల్లో చిన్న ట్రక్కులను ప్రచార రథాలుగా మార్చి వాటికి నాలుగు దిక్కులా డీజే బాక్స్ ను అమర్చి పెద్ద పెద్ద శబ్దాలతో ప్రచారం చేస్తుండడం భయానకపరిస్థితి తలపిస్తుంది. సౌండ్ పొల్యూషన్ ను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**తెలుసుకోవడం ఎలా.?:**

సౌండ్ సిస్టం గురించి గూగుల్ లో సమాచారం వివరంగా పొందుపరిచారు. డిజె సౌండ్ తో ఎవరైనా ఇబ్బంది పెట్టినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలో పేర్కొన్నారు. అలాగే డిజె సౌండ్ డేసిబుల్స్ సామర్థం ఎంత ఉందో తెలుసుకునేందుకు సౌండ్ మీటర్ డేసిబుల్స్ అనే యాప్ అందుబాటులో ఉంది.

**సౌండ్ పెరిగితే ప్రమాదమే...:**

మనిషి 75 డేసిబుల్స్ వరకు వినగలడు. అంతకంటే ఎక్కువగా ఉంటే ప్రమాదమేనని వైద్యులు చెబుతున్నారు. 85కు మించిఉంటే వినికిడి సమస్య వస్తుందని, ఈ డిసిబుల్స్ 150 వరకు చేరితే కర్ణభేరి పగిలి రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. గర్భిణీలు, చిన్నారులు, గుండె జబ్బు ఉన్నవారికి ప్రమాదకరమని చెబుతున్నారు.

# స్థానికుడినైన తనను ఆశీర్వదించండి

## మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 21): స్థానికేతరుడైన బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని ఇంటికి సాగనంపాలని, స్థానికుడినైన తనను ఆశీర్వదించాలని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్, బాలాజీనగర్, అంబేద్కర్ చౌరస్తా, ఎన్ఎఫ్‌సినగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రోడ్‌షోలో అభ్యర్థికి మద్దతుగా టిడిపి, తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియాయకాల ప్రతిపాదికన ఏర్పడ్డ తెలంగాణలో స్వరాష్ట్రంలో ఆవేవి ప్రజలకు దక్కలేదని, కేవలం కేసీఆర్ కుటుంబానికే అన్ని దక్కాయని అన్నారు. డబుల్‌బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెక రాల భూమి లాంటి హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతను కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. మేడ్చల్ శాసనసభ్యుడిగా గెలిచి మంత్రైన బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని నియోజకవర్గ అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గురుకుల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానని, రైల్వే ఫ్లైఓవర్ బాధితులకు న్యాయం చేస్తానని, ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిడిపి జిల్లా అధ్యక్షులు సుంకరి వెంకటేష్, కౌన్సిలర్ శశికళ దేవేందర్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సగ్గు అనిత, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, టిటిడిపి మండల అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, నాయకులు ఉల్లి అంజనేయులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు మచ్చేందర్‌రెడ్డి, దేవేందర్, రాధాకృష, ఎం.ఏ.ఖయ్యుం, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

★ ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 21):
బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు టి.సాయిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితోనే గ్రామాలు అన్నీ విధాలుగా అభివృద్ధి చెందాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటేసి మరోసారి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్ననందిగామలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

★ మున్సిపల్ చైర్‌పర్సన్‌మంజుల రమేష్



ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్గుల్ చిట్టెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డులు ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించు కుందామని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, విశ్వనాథం సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, ముక్తహర్ షరీఫ్, రెడ్యా నాయక్, కౌన్సిలర్ మురళి, దేవి రెడ్యా నాయక్, నాయకులు శివానందం, మహిళ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటిలకు ఆకర్షితులై చేరికలు

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతావత్ రాములునాయక్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 21): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మైసమ్మగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతావత్ రాములునాయక్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణ, ఏఐసీసీ సెల్వరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా వైస్ ప్రసిడెంట్ ఎరుపుమళ్ల అంజిల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదవరెడ్డి, గున్న గోవర్ధన్‌రెడ్డి, గున్న రాంగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటిలపై ఇంటింటి ప్రచారం



మెట్లకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 21): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంతో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, టౌన్ ప్రసిడెంట్ దశరథ్‌యాదవ్, వీఎస్ఎస్ చైర్మన్ మల్లేశంనాయుడు, శ్యామలయాదవ్, రాంగోపాల్‌రెడ్డి, సావుకారి చిన్న సత్తయ్య, హాజీబాబా, రాములు, కే.సత్తయ్య, బాబుమీయ, దోమ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 70ఏళ్లలో చేయని అభివృద్ధి పదేళ్లలో చేశాం

**-తెలంగాణ స్టీరింగ్ ఢిల్లీ చేతిలో పెడితే గల్లీ పోరాటాలు తప్పవు -బీఆర్ఎస్‌కు మళ్లి పట్టాం కడితే మరింత అభివృద్ధి**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఉన్న కేసులు రివార్డులా, అవార్డులా -బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు**

**-ఎమ్మెల్యే బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) ః తెలంగాణ స్టీరింగ్ ఢిల్లీ చేతిలో పెడితే మళ్లీ గల్లీలో పోరాటాలు చేయక తప్పదని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ప్రజాఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపల్లి, ధర్మసాగర్, ఖానాపూర్, ఘనాపూర్, దేవరంపల్లి, నాంచేరి, ఇంద్రారెడ్డినగర్, కిష్టాపూర్,ఇబ్రహీంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ స్టీరింగ్‌ను ఢిల్లీ చేతిలో పెడితే అభివృద్ధి కోసం మళ్లీ గల్లీలో పోరాటాలు చేయకతప్పదన్నారు. 70ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ 10ఏళ్లలో చేసి చూపించిందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలుసన్నారు. బీజేపీ కేంద్రంలో ఉండి తెలంగాణ రాష్ట్రానికి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని, పన్నుల రూపంలో వేల కోట్లు తీసుకుందన్నారు. తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో కేంద్రంలో, రాష్ట్రంలో దోచుకోవడానికి, కార్పోరేట్ సంస్థలకు రాష్ట్రాన్ని అప్పగించడానికి బీజేపీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. మన సమస్యలను మనమైతేనే పరిష్కరించుకోగలుగుతామని తెలిపారు.కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను గెలుపించుకుని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మరోసారి ఆశీర్వాదించి బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టాలని, కేసీఆర్, కేటీఆర్‌లా సహకారంతో చేవెళ్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఉన్న కేసులు రివార్డులా, అవార్డులా....

చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్‌పై 30కేసులు ఉన్నాయని వారే గొప్పలు చెప్పుకుంటున్నారని, ఈ కేసులు ఏమైన రివార్డులా, పద్మశ్రీ అవార్డులా అని ప్రశ్నించారు. ప్రజల కోసం ఉద్యమించిన కేసులా...? ప్రజల కోసం కొట్లాడి



ప్రజల పక్షానా నిలబడిన కేసులా అని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి భీం భరత్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రశాంతమైన చేవెళ్ల కావాలా.... రక్తపుటేరులు పారే చేవెళ్ల కావాలా.... ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. నేరస్థులను చట్టసభలకు పంపిస్తే ప్రజలకు ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు. హత్య రాజకీయలు చేసిన వారికి ఓట్లేస్తే చేవెళ్ల ప్రజలకు భద్రత, శాంతి ఉండదన్నారు. భూములు, ఆస్తులు, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తాదన్నారు. బీజేపీ అభ్యర్థి కేఎస్.రత్నం ప్రజల కోసం కాకుండా పదవుల కోసం పార్టీలు మారుతున్నాడని, అలాంటి వ్యక్తికి ఓటేస్తే మీ ఓటు వృథా అవుతుందన్నారు. ఆలోచించి మంచి వ్యక్తులకు ఓటు వేయాలని సూచించారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు....

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు, రైతుబీమా తరహాలో ప్రతి పేదవానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, ఇళ్లు లేని పేదలకు పక్కా ఇల్లు, ఆసరా పింఛన్లు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, రైతుబంధు రూ.16వేలు, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం అమలు చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శి ప్రభాకర్, నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ మిట్ట రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచులు శ్రీలతప్రభాకర్‌రెడ్డి, రాయికంటి నర్సింలు, నరహరిరెడ్డి, ఎన్ను మంజులజంగారెడ్డి,వెంకటేషంగుప్తా, మోహన్‌రెడ్డి, రహీమాబేగం, విజయలక్ష్మినర్సింలు, జహంగీర్, లావణ్యశంకర్, సామ మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచులు జంగారెడ్డి, రాంరెడ్డి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, వాసవినారాయణ,ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్లు గిరిదర్‌రెడ్డి,మాసన్నగారి మాణిక్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి, నాయకులు కుంచం కుమార్, అలీ, రమణారెడ్డి, కృష్ణారెడ్డి,సాయినాథ్, మంగలి యాదగిరి, నాగార్జున్‌రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, మద్దెల జంగయ్య, రాఘవేందర్‌రెడ్డి, మద్దెల చింటూ, శంకరయ్య, అబ్దుల్ ఘని, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్, పామెన యాదగిరి, కావడి తిరుపతిరెడ్డి, సామ రంగారెడ్డి, డైరెక్టర్లు వెంకటేష్‌ముదిరాజ్, పయాజ్, మహేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

**– ఇంచార్జ్ ఎంఇఓ సర్ధార్‌నాయక్, అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు తెహ్మినాఖాన్**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21):విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని మాడ్గుల మండల ఇంచార్జ్ ఎంఇఓ సర్ధార్‌నాయక్, అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు తెహ్మినాఖాన్, ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహిత , ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ మాజీ ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డిలు కోరారు. క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని వారు పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సేవ్ ఎన్విరాన్‌మెంట్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు పర్వతాలు ఆధ్వర్యంలో చేపట్టిన ముగింపు కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంఇఓ సర్ధార్‌నాయక్, అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు తెహ్మినాఖాన్, మాజీ హెచ్.ఎం విజయభాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను వారు అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులికంటి మొగులయ్య, ముత్యపురెడ్డి, పిఇటి వెంకటేశ్వర్లు, రాజు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి

### జాతీయ నాయకులు పాపయ్యగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 21) బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జాతీయ నాయకులు బస్వ పాపయ్యగౌడ్ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని ఘట్టుపల్లి, ఆకాన్ పల్లి గ్రామల నుండి వివిధ పార్టీ కార్యకర్తలు నాయకులు దాదాపు 70 మంది పాపయ్యగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మోడీ ప్రవేశ పేట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తు ముందుకెళ్లాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని అంతం చేయాలని, ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజే పీ మండల పార్టీ అధ్యక్షులు మాధవాచారీ, శ్రీనివాస్ ,నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కే పెండ్యాల ముస్లీల మద్దతు



మహేశ్వరం,మేజర్ న్యూస్(నవంబరు 21) పెండ్యాల గ్రామంలోని ముస్లిం సోదరులు , మహిలాలు మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ , సబితాఇంద్రారెడ్డి కే మామద్దతని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముస్లిలు ఎండి షరీఫ్ ఎమ్ డి ఆసరా ఎండి జిలాని ఎండి రబ్బాని ఎండి కాసిం ఎండి గౌస్ ఇంతియాజ్ అభి కరీం సిరాజ్ అలాగే ముస్లిం మహిళలు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీపీ సునితాఆంధ్యనాయక్,మాజీ సర్పంచ్ నలబల నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, మంత్రి రాజేష్, ఎస్ పెంట రెడ్డి ఎన్ వజ్రం రెడ్డి ఎస్ అశోక్ రెడ్డి వార్డు సభ్యులు రామకృష్ణారెడ్డి నరేష్ రెడ్డి షరీఫ్ బి అంజయ్య ఎం రామకృష్ణ ఎం శివకుమార్ ఎం శ్రీధర్ ఎం మల్లేష్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# కసిరెడ్డికి మద్ధతుగా అందుగులలో ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్

**★కాంగ్రెస్ 6గ్యారెంటీలను ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓటేయాలని విన్నపించిన సర్పంచ్ జయలక్ష్మిరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతుగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ తుక్కుగూడ విజయభేరీ సభ వేదికగా జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలతో పాటు ఇటీవలే టిపిసిసి ఆధ్వర్యంలో వెలువరించిన కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపర్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, వార్డుసభ్యులు రడంపల్లి రమేష్, యాటెల్లి పర్వతాలు, కొప్పుల అలివేలుచెన్నయ్య, సీత వెంకటమ్మ, కాంగ్రెస్ నాయకులు అందుగుల వెంకటయ్యప్రజాపతి, సీత పెద్ద వెంకటయ్య, కొప్పుల శ్రీను, కొప్పుల మహేష్, అందుగుల గోపాల్, బైకని నర్సింహ్మా, బషీరుద్దీన్, ఇస్మాయిల్, శ్రీకాంత్, సత్తయ్య, వెంకటయ్య, సంజీవ, పోతులపల్లి శ్రీను, గంగయ్య, ఉడుతల జంగయ్య, పందుల సత్తయ్య, ఆంజనేయులు, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# అంతుపట్టని ఓటరు నాడి

**● పోటాపోటీగా పార్టీల ప్రచారం ● గెలుపుపై ఎవరికి వారే ధీమా..! ● ఈసారి టఫ్ ఫైటేనా..**



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః ఎన్నికలు సమీపిస్తున్న వేళ మేడ్చల్ నియోజకవర్గంలో ఓటర్ నాడీ ఎటువైపనేది అంతు చిక్కకుండా ఉంది. ఏ పార్టీ వారు వస్తే ఆ పార్టీకే తమ ఓటు అని కండువాలు మార్చి మద్దతు తెలుపుతున్నారు. ఎలక్షన్లకు పట్టుమని 9 రోజులు లేకున్నా ఎమ్మెల్యే అభ్యర్థుల్లో గుబులు నెలకొన్నది.

**ఎవరి ధీమా వారిదే...:**

అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తన అభివృద్ధి పనులే ఎజెండాగా ముందుకు సాగుతూ గ్రామ గ్రామాన పెద్దఎత్తున ప్రచారం కొనసాగిస్తున్నారు.ఆశీర్వదించి డబుల్ విక్టరీతో తనను గెలుపొందించాలని ఓటర్లను కోరుతున్నారు. ఔరేక్ దక్క.... కేసీఆర్ ఏ పక్క అనే నినాదంతో పార్టీలకు పలు సంఘాలను, నాయకులను ఆహ్వానిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కథ ఇలా ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కథ మూడుసార్లు అపజయాల పాలు కాగా, సానుభూతితో ఓటర్లను హక్కున చేర్చుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామని, నిత్యం ప్రజలలో తిరుగుతూ పలు పార్టీ శ్రేణులను తనవైపు చూసేలా ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే కమలం పార్టీ నుంచి ఏనుగు సుదర్శన్ రెడ్డి తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని, ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తానని, మోడీ తీసుకొచ్చిన పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ తన సామాజిక వర్గాన్ని పెంచుకుంటుంన్నారు.

**పోటాపోటీగా ప్రచారాలు, విందులు..:**

నియోజకవర్గంలో అన్ని పార్టీలు ఈ సారి పోటాపోటీ ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. ఏ పార్టీ ప్రచార స్థలాన్ని చూసిన జన నిరాజనమే కనిపిస్తోంది. అంతేకాకుండా ప్రచారానికి వచ్చిన ప్రజలకు, పార్టీ నాయకులకు ఏమాత్రం మర్యాదలు తగ్గకుండా ఆ పార్టీల ముఖ్య నేతలు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఓటింగ్ తీరును మార్చే యువతను మాత్రం ఏ పార్టీలు సైతం విడిచిపెట్టకుండా కనీస మర్యాదలు చేస్తూ ఆ పార్టీల వైపు ఆకర్షించుకుంటున్నారు.

**ఈసారి టఫ్ ఫైటే..?:**

ఈ సారి జరిగే ఎన్నికలు ఇటు అధికార పార్టీ, అటు ప్రతిపక్షాలు చాలా సీరియస్‌గా తీసుకున్నాయని అభ్యర్థుల ప్రచారం చూస్తే కళ్లకు కట్టినట్టే కనిపిస్తోంది. మరి ప్రజలు కారు స్టీరింగ్లో కూర్చొని సిట్టింగ్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పంపిస్తారా..? లేక చేయి గుర్తుకు చేయూతనిచ్చి తోటకూర వజ్రేష్ యాదవ్ ను అసెంబ్లీకి పంపుతారా..? అని ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో ఓటర్ అన్న తీర్పు ఎటువైపు ఉంటుందోనని బహిరంగంగానే పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా...!

**● కార్యకర్తలు మాత్రం వారే ● ఓటర్ నాడీ తెలియక తలలు పట్టుకుంటున్న నాయకులు..**

మేడ్చల్ మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీగా ప్రజలు ఉన్నారో తెలుసుకోవడం కష్టంగా మారింది. బీఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ డిఎస్పి పార్టీ ఏదైనా సరే ర్యాలీ నిర్వహించిన ప్రచారం చేసిన అధిక సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేస్తున్నారు. అయితే అన్ని పార్టీల ప్రచార కార్యక్రమంలో వారే పాల్గొంటున్నారు ఓటరు నాడి అర్థం కాక రాజకీయ పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు పార్టీ ఏదైనా ఆయా పార్టీల నాయకులు ఇస్తున్న డబ్బుల కోసం మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు సైతం తమ పని చేసుకోవడం కోసం తన బల నిరూపణ చేసుకోవడం కోసం ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలకు యువతీ యువకులకు డబ్బులు ఇచ్చి ప్రచారాల్లో పాల్గొనేటట్లు తరలిస్తున్నారు. కేవలం రాజకీయ పార్టీలు ఇచ్చే డబ్బుల కోసమే తరలిరావడం అనేది అన్ని రాజకీయ పార్టీలో చర్చనీయాంశమైంది. ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యే ఓటర్లకు 300 నుంచి 500 వరకు డబ్బులు ఇస్తున్నట్లు సమాచారం. కుల సంఘాలు, మహిళలు, మహిళా సంఘాలు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకు న్నారు. పెద్ద ఎత్తున జన సమీకరణతో ప్రత్యర్థులకు దడ పుట్టించాలని తాము గెలుస్తామన్న విషయాన్ని వారికి కల్పించాలని వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు మరి మరి పోటీ పడి విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే అన్ని పార్టీల ప్రచారాలకు వచ్చిన వారే రావడంపై




రాజకీయ పండితులు, మేధావులు చర్చించుకుంటున్నారు. అభ్యర్థులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తమ పార్టీ, పార్టీల అభ్యర్థులు చేపట్టిన మేనిఫెస్టోతో పాటు భవిష్యత్తులో నియోజకవర్గంలో అభివృద్ధి చేయాలనుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరిస్తే సరిపోయే దానికి ఇలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ర్యాలీల ద్వారా ప్రచారం నిర్వహించడం వల్ల అభాసుపాలు కావడం తప్ప ఒరిగేదేమీ లేదని ప్రజలు, ఓటర్లు చర్చించుకుంటున్నారు.

# అదనపు బ్యాలెట్ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

**● జకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన, సిబ్బందికి సూచనలుః కలెక్టర్ గౌతం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః జిల్లాలో అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేష్ ప్రక్రియను జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామని మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలోని మల్కాజిగిరి, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గాలకు అదనపుంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అవసరమయ్యాయని అన్నారు. అందులో మల్కాజిగిరి నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,096, కంట్రోల్ యూనిట్లు 23 చొప్పున, ఉప్పల్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,060, కంట్రోల్ యూనిట్లు 15 తెప్పించి ర్యాండమైజేషన్ ప్రక్రియను సైతం పూర్తి చేశామన్నారు. కలెక్టరేట్లో బ్యాలెట్ యూనిట్లను, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను అధికారులు పరిశీలించారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు. సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. రాజకీయ పార్టీల నాయకులకు అన్ని వివరాలను స్పష్టంగా తెలియజేశారు.



## ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఏనుగుల శివకుమార్



బంట్వారం, మేజర్‌న్యూస్ (నవంబర్ 21)ః వికారాబాద్ జిల్లా బంటారం మండలం కేంద్రంలో మంగళవారం ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో బిజెపి నాయకుడు ఏనుగుల శివకుమార్ టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. ఈ సందర్భంగా ఏనుగుల శివకుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీకి గుడ్ బై చెప్పి టిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆనంద్ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని, ఎంపీ రంజిత్ రెడ్డి మార్గదర్శకత్వంలో పనిచేస్తానని తెలిపారు. ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... బంటారం మండలలో బి ఆర్ ఎస్ పార్టీకి మంచి పట్టు ఉందని కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలని నూతనంగా వచ్చిన నాయకులను కలుపుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అత్యధిక మెజారిటీతో ఎంపీ రంజిత్ రెడ్డి కృషితో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలుపు ఖాయమని ఏనుగుల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి పార్టీలో ఎన్ని సంవత్సరాలు పనిచేసిన తగిన గుర్తింపు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి జోరుగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః రాష్ట్రీయ యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణం రాజు, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గుండేపల్లి గ్రామం బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లెంకోల వీరేష్, గురు బీములు, జోగు మొగుళప్ప, పల్లెంకోల సాయిలు, కోలుకుందే భరత్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణరెడ్డి మాట్లాడుతూ... రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చేస్తుందన్నారు. కొడంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుముల రేవంత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిదంగా పలువురు కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో కు ఆకర్శితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణం రాజు సమక్షంలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ చంద్రశేఖర్,ఏఐ సీసీ తెలంగాణ సభ్యులు రాజు, దళిత సంఘాల నాయకులు ప్రభుదాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ స్వర్ణలత



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః కీసర అనుబంధ గ్రామమైన వన్నిగూడ నుంచి మాజీ ఎంపీటీసీ స్వర్ణలత గ్రామస్తులు 100 మంది మహిళలతో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మండల ప్రెసిడెంట్ కోల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కీసర గ్రామ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ, మండల యూత్ ప్రెసిడెంట్ కందడి శివరాం రెడ్డి, డిజె సాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వమే

## -ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన విఘ్నేశ్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : తెలంగాణలో మళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వమే రాబోతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్శితులపై గొల్లపల్లి గ్రామానికి చెందిన యువత నాయకులు విఘ్నేశ్‌గౌడ్‌తో పాటు మరో 25మంది యువకులు ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత రాజకీయ భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీతోనే ఉందని, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. యువనాయకులు విఘ్నేశ్‌గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణలో 3వ సారి అధికారం బీఆర్ఎస్ పార్టీ చేపడుతుందన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మళ్లి చేవెళ్లలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకత్వంలో తాము పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కాలె యాదయ్యను గెలిపించి భారీ మెజార్టీతో గెలుపించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణగౌడ్, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చేశా మరోకసారి ఆదరించండి

- మీ కుటుంబ సభ్యుడిలా అండగా ఉంటా
- మీ సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్





గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పని చేశానని భారతీయ రాష్ట్ర సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను దశాలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, బిజేఎంసీ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోకరి సురేష్ గౌడ్, కార్పొరేటర్‌లు తలారి చంద్రశేఖర్, తలారి పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రావుత కోల మాలతి నాగరాజ్, సయ్యద్ ఆసిఫా కాజా, అస్లంబిన్, లత ప్రేమ్ గౌడ్, సాగర్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, సుమన్ గౌడ్, పాపయ్య యాదవ్, సంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు వేలాదిమందిగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజేఎంసీ నాయకులు మాట్లాడుతూ.. నాలుగో సారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భారీ మెజారిటీతో గెలవనున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి నిరంతరం శ్రమించారని అలాంటి నాయకుడు మళ్లీ గెలవాలని ఇక్కడి ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు. సౌమ్యమైన మనస్తత్వం పిలిస్తే పలికే నాయకుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అని పొగిడారు. ఎప్పుడు ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచే మంచి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అని కొనియాడారు.

## 210 లీటర్ల మద్యం స్వాధీనం - కేసు నమోదు



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 21ఆమనగల్లు పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తున్న 210 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బలరాం చెప్పారు. ఆమనగల్లు నుండి కందుకూరు మండలం దెబ్బడగూడ కు చెందిన సలీం మహేంద్ర వాహనంలో 25 బాక్సులలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా శంషాబాద్ ఎస్ఓటి పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## కల్వకుర్తి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

### మాజీ సర్పంచ్ గుర్రం కరుణ శ్రీ కేశవులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు కోరారు మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రయాన్ పల్లి తండా,విటాయిపల్లి లో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రచారం చేశారు ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వివరించారు. పేదల సంక్షేమం బడుగు బలహీన వర్గాల అభివృ ఎద్ధి కోసం చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని మేడిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని దయ్యాల బోర్డు తండాలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పట్టణ అధ్యక్షుడు మానయ్య, జిల్లా కార్యదర్శి కృఎష్ణ నాయక్, విజయ రాథోడ్ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్ అబ్దుల్ ఖాదర్, శివలింగం, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, మండల అధ్యక్షుడు ఫరీద్, కరీం,మహేష్,బాబా,జలాల్,రాజు,శ్రీను,శ్రీధర్ నాయక్, రాగ్య, గోపాల్, రవినాయక్,పూల్యా నాయక్ ,శ్రీనివాసరెడ్డి,పర్వతాలు, శ్రీను, హరిప్రసాద్, తిరుమలేష్,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో పేదలకు మేలు

### -మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21) : కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పామెన మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పామెన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటిలా కార్డులను ఇంటింటి తిరిగి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6గ్యారంటి పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇళ్లు లేని వారికి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలం, రైతుభరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతియేటా రూ.15వేల పెట్టుసాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్‌గా ఇస్తామని, గృహాజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత కరెంట్, చేయూత ద్వారా నెలకు రూ.4వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షల వరకు పెంచుతుందని, ఈ పథకాలతో పేదలు సంతోషంగా బతుకారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, కిసాన్‌సంఘ్ ఉపాధ్యక్షులు చంద్రారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు కావలి బాబాముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దవల్గారి కరుణాకర్‌రెడ్డి, నాయకులు విఠల్, వెంకటేష్, సచిన్, అనిల్, శ్రీకాంత్, అరవింద్‌రెడ్డి, కృష్ణ ఉన్నారు.

## బీజేపీ అభ్యర్థి దయానంద్ గౌడ్‌ను గెలిపించుకుంటాం - ఎమ్మార్పీఎస్ నేతలు.



తుర్కయంజాల్,మేజర్ న్యూస్( నవంబర్21):ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఆ నివాసంలో నియోజకవర్గ ఎమ్మార్పీస్ నేతలు కలపి మంగళవారం మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా ఉందని, నరేంద్ర మోడీ తోనే వర్గీకరణ సాధ్యమని అన్నారు. మూడు దశాబ్దాల పోరాటం ఫలించే క్షణం ఆసన్నమైనదని అన్నారు. ఎం.ఎస్.పి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కాళ్ళ పాండు, ఎమ్మార్పీస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము మహేష్ లు మాట్లాడుతూ - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పక్షాన శక్తివంచన లేకుండా పనిచేసి, బిజెపి పార్టీని గెలిపించుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయిలోని ఎమ్మార్పీస్ నేతలంతా ఈ బాధ్యత భుజానికెత్తుకొని ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీకి ఓటువేయలని ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజేపి తోనే సామాజిక న్యాయం సాధ్యమని, తెలంగాణలో బిసి సీఎం ని ప్రకటించి బిజెపి పార్టీ నవశకానికి నాంది పలికిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, ఎంఎస్పి కో ఇంచార్జ్ సిద్దిపురం శ్రీకాంత్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఇంచార్జ్ పంది సతీష్, ఇబ్రహీంపట్నం మండలం ఇంచార్జ్ జుట్టు సతీష్, యాచారం మండల ఇంచార్జ్ మాలి మహేష్, మంచాల మండల ఇంచార్జ్ ముత్యాల శివకృష్ణ, అర్జున్ రెడ్డి, రమేష్, దండె శ్రీశైలం, తూళ్ల నర్సింహా గౌడ్, బొంగు రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తోమ్మిదీ రేకులలో ఓటర్ల అవగాహన

### ఎలక్షన్ ఇంచార్జ్ ఏసిపి చంద్రకుమార్



కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 21): మండల పరిధిలోని మొత్తం 27 పోలింగ్ లొకేషన్స్ 43 పోలింగ్ స్టేషన్లను మంగళవారం పరిశీలించి ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏసిపి చంద్రకుమార్ మరియు కేశంపేట్ ఎస్సై వర్రపసాద్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

## ★ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..



ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ మహేష్ కురుమ

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః రానున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం మేడ్చల్ పురపాలక సంఘం 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మంత్రి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం నుండి రెండవసారి పోటీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి మీరంతా కృషి చేయాలని కౌన్సిలర్ మహేష్ కురుమ వార్డు ఓటర్లను కోరారు. పురపాలక సంఘం పరిధిలో కౌన్సిలర్ గడప గడపకు పాదయాత్రగా వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఓటర్లకు చూపించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ మాజీ వార్డు సభ్యులు కౌడే నాగేందర్ కురుమ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గౌడ వెంకటేష్ కురుమ, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడ శ్రీశైలం కురుమ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, ములంగిరి విజయ్ కుమార్ చారి, పెంజర్ల సాయి యాదవ్, శేఖర్ రెడ్డి, ధృవరాజ్ ముదిరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి
- గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



పెద్దేముల్, మేజర్న్యూస్ (నవంబర్21)ః పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్,కందనేళ్ళి తాండా, బుద్దారం, మదనంతాపూర్, మరేపల్లి, మంబాపూర్ గ్రామాలలో మంగళవారం తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ......తాండూరు లో కాంగ్రెస్ పార్టీ జండా ఎగరడం ఖాయం అని,మీ ఆదరణ చూస్తే చాలా సంతోషం గా ఉందని,ప్రతీ గ్రామంలో భారీగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. తాండూరు కాంగ్రెస్ పార్టీ కంచు కోటా,కావున ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇందులో ప్రతీ పథకం వంద శాతం అమలుఅవుతుంది అని,పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నాయకులు అభివృద్ధి చెందారని,కానీ ప్రజల బ్రతుకులు మారలేదని, యువకులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధారా సింగ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభా రాణి,మాజీ డి సీ సీ బి ఛైర్మెన్ లక్ష్మా రెడ్డి,రియాజ్, పేద్యేముల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ ,పెద్యేముల్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, న్యాయ వాది ఎల్లా రెడ్డి,మధు లత,కొమ్ము గోపాల్ రెడ్డి,యువ నాయకుడు మహిపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యస్.నారాయణ్ రెడ్డి,జితేందర్ రెడ్డి,రాధా కృష్ణ రెడ్డి,నాగుల పల్లి శేకర్,ఇందుర్ నరేందర్, బుద్దారం వెంకటయ్య,మారే పల్లి హర్షుదన్ రెడ్డి,మధనంతపూర్ రాజు, మంబాపూర్ మైపూస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు.

# నా బిడ్డకు మరోసారి అవకాశం ఇవ్వండి

- మా కుటుంబం ప్రజా సేవకే అంకితం
- బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ ప్రమోదిని దేవి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ ప్రమోదిని.

పెద్దేముల్,మేజర్న్యూస్(నవంబర్21)ఃనా బిడ్డ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ఆదరించి మరోసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ ప్రజలందరినీ అక్కున చేర్చుకుంటానని, ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపిస్తే, ప్రజాసేవకు అంకితం చేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి జెడ్పీటీసీ ప్రమోదిని చెప్పారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తల్లి ప్రమోదిని గాజీపూర్, పెద్దేముల్ జనగాం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నా బిడ్డ రోహిత్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నా బిడ్డ రోహిత్ రెడ్డిని గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని ధీమ వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలందరూ ప్రభుత్వానికి దగ్గరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి, సర్పంచ్ వీరప్ప, మండల పార్టీ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, జనగాం ముకుంద్ రెడ్డి, నరసప్ప,అనంతి,నేతలు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గౌస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపికే మా మద్దతు

- దళితులను మోసం చేసిన బిఆర్ఎస్
- మహాజన సోషలిస్టు పార్టీ(ఎమ్మార్పీఎస్) జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ మాదిగ



మాట్లాడుతున్న పి. ఆనంద్

వికారాబాద్ రూరల్, మేజర్న్యూస్ (నవంబర్ 21)ః దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపికి ఓటు వేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ మాదిగ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు బిఆర్ఎస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు.

దళితులకు మూడెకాల భూమి హామీ ఇప్పటికి నెరవేర్చలేదన్నారు.తెలంగాణ లో దళితుల భూములు 50 వెయ్యిల ఎకరాలు ప్రభుత్వం లాక్కుందాని విమర్శించారు.తెలంగాణ క్యాబినెట్ లో ఒక మాదిగ మంత్రి కూడా లేరని,కనీసం ఉన్నత స్థాయిలో పదవులు ఇవ్వలేదని ఆరోపించారు.ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్న విషయం యావత్ సమాజానికి తెలిసన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్షాలు ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చారని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ స్పీడ్గా జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## కొడంగల్లో రేవంత్రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి

## ★ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి



కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 21): టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్లో టీపీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్రెడ్డి నివాసంలో మద్దూర్ మండలం భీంపూరం గ్రామానికి చెందిన నలుగురు వార్డు సభ్యులతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా కొత్తపల్లి మండలంలో పర్యటించిన తిరుపతిరెడ్డి సమక్షంలో గోకుల్నగర్, గోకుల్నగర్ తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలను ప్రజలు నమ్మరాదని, కొడంగల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండూరు ప్రాంతం అభివృద్ధి

# ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితోనే సాధ్యం

- కాంగ్రెస్ను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే సోదరుడు రితేష్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తాండూరు ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగలంటే స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోనే సాధ్యం అవుతుంది అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు తాండూరు టౌన్లోని పాత తాండూరులొ గల 16,18 వార్డుల్లో ప్రచారాన్ని చేశారు.తాండూరు ప్రాంతం అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎంతగానో శ్రమిస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఇప్పటికే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోట్లాది రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు సాధించారు అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు యువకులు రితేష్ రెడ్డి అధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేత శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళుతున్న

# స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్

పరిగి,మేజర్న్యూస్(నవంబర్21)ఃఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్ మంగళవారం పరిగి మండలం పరిగి, రూప్ఖాన్పేట్,బర్కత్ పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి యాపిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# విజన్ గల ముఖ్యమంత్రి కే సి ఆర్....విజ్ఞులైన ఓటర్లు కారు గుర్తు కే ఓటెయ్యండి

★రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 21); విజన్ గల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని విజ్ఞానులైన ఓటర్లు రాబోయే ఎన్నికల్లో మళ్ళీ కారు గుర్తుకే ఓటు వేసి ఆయన విజయానికి సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి, రెండవ మూడవ డివిజన్లో అల్మాస్గూడ పాత గ్రామం, అల్మాస్గూడ ఆంజనేయ దేవాలయం, న్యూ మధురాపురి కాలనీ, మధురాపురి కాలనీ, షిరిడి నగర్ కాలనీలలో నిన్న సాయంకాలం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కరోనా వచ్చిన సమయంలో కూడా మీ మధ్యన ఉన్నానని, మోకాలు లోతు నీళ్ల వర్షంలో నేను నీళ్లలో నడుచుకుంటూ వస్తే ప్రస్తుతం పోటీ చేస్తున్న నాయకులు ట్రాక్టర్లలో తిరిగారని, నాయకులకు, ఉన్న తేడా అది అని ఎద్దేవా చేశారు . మహేశ్వరం నియోజకవర్గం నా ఇల్లు లాంటిదని అన్నారు. నేను ఈ ప్రాంతపు ఆడబిడ్డనని అడిగినా అడగకుండా ఈ ప్రాంతానికి అన్నీ ఇచ్చిన ముఖ్యమంత్రి విజన్ చూసి ఓట్లు వేయాలని అల్మాస్ గూడ మీర్పేట్, జిల్లెలగూడ ప్రాంతాలకు నేను అడగకుండా నిధులు మంజూరు చేసినానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి మనమంతా రుణపడి ఉండాలని ఆ రుణం తీర్చుకోవాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారత రాష్ట్ర సమితి పార్టీని గెలిపించుకోవాలని కోరారు. 12 వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కి నిరంతరం మనము తులపడి ఉండాలని అన్నారు. దేశవ్యాప్తంగా 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సం రెడ్డి వెంకట్ రెడ్డి, బొర్ర సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నాగేందర్ గౌడ్, మహిళలు అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలీ

▶▶ కల్వకుర్తిలో విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తా ▶▶ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫి ▶▶ కల్వకుర్తిలోని ప్రతి ఎకరాకు సాగునీరు తీసుకొచ్చే బాధ్యత తిసుకుంటాం ▶▶ కల్వకుర్తికి కేసీఆర్ చేయని పనులు నేను చేసి పెడతా ▶▶ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్న్యూస్ (నవంబర్ 21) : ఇందిరమ్మ రాజ్యంలోనే ఉచిత కరెంటు ఇచ్చిందని, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి, పేదల







ఇండ్లల్లో వెలుగులు నింపిన పార్టీ కాంగ్రెస్ అని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత పౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్లు పెర్కోన్నారు. మండల పరిధిలోని మెదక్ పల్లి, చౌదర్ పల్లి, మాదాయిపల్లి, ఇస్రాయిపల్లి, వెల్జాల్ గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్కు ఓట్లు వేయాలని కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్కు ఓట్లు వేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వమే గతంలో ఉచిత కరెంటు ఇచ్చిందని, అనాటి నుండి నేటి వరకు ఇందిరమ్మ ఇండ్లల్లోనే ప్రజలు నివసిస్తున్నరన్నారు. బిఆర్ఎస్ బిజెపీలు, రెండు తోడు దొంగలనీ, వారి మాయ మాటలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయనరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా ధ్యేయంమనీ, విద్యార్థుల భవిష్యత్తును, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచితంగా ఆర్టీసీ బస్సు సర్వీసు ఉంటుందని, 18సంవత్సరాలు నిండిన ప్రతి మహీళకు 2500ఇస్తామనీ, వంట గ్యాస్ సిలిండర్ 500 రూలకు అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహాజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 5లక్షలు అందిస్తూ, గిరిజనులకు, దళితులకు 6లక్షలు ఇస్తామన్నారు. రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం కౌలు రైతులకు 15000 రూలు, వ్యవసాయ కూలీలకు 12000 రూలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూవ వికాసం కింద విద్యార్థులకు 5లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు. అంతే కాకుండా చేయూత కింద వృద్దులకు 4000 నెలవారీ పింఛన్, ప్రతి ఒక్కరికి10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ భీమా కాంగ్రెస్ అందజేస్తుందన్నారు. ప్రజలకు చేరువయ్యే విదంగా కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టులో పథకాలను చేకూర్చిందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వైఎస్ఆర్ టిపి కల్వకుర్తి ఇన్చార్జ్ అర్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

– క్రైమ్ అదనపు డిసిపి నరసింహారెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 21 ప్రజలు ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ క్రైమ్ అదనపు డీసీపీ నరసింహారెడ్డి కోరారు. మంగళవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ దృష్ట్యా ఈనెల 30న అన్ని పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత పోలింగ్ కేంద్రాల వద్ద గుమి కూడకుండా వెళ్లిపోవాలని ఆయన సూచించారు. వాట్సాప్ గ్రూప్ లలో యువత అవాంచితమైన, అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని పోస్టులు పెట్టిన వారితోపాటు గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలలో పారా మిలటరీ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఆయన సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 21 రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించాలని కర్నూలు జిల్లా ఆదోని లోని షాయి జాదా రోజా దర్గాలో జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ మంగళవారం ప్రత్యేక ప్రార్ధన లు చేశారు. ఈ సందర్భంగా దర్గాలోని జహీరుద్దీన్ షా ఖాద్రి కి పాతియాలు ఇచ్చారు. అల్లా దువా తో రాష్ట్రంలో పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జూలపల్లి గ్రామంలో భారీగా మద్యం పట్టివేత



తలకొండపల్లి, మేజర్న్యూస్ (నవంబర్ 21) : మండల పరిదిలోని జూలపల్లి గ్రామంలో 19లక్షల 30వేల విలువచేసే మద్యాన్ని పట్టుకున్నట్లు ఎలక్షన్ అడిషనల్ డీసీపీ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎస్టి, స్థానిక పోలీసుల సహకారంతో విశ్వాసనీయ సమాచార మేరకు జూలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి ఫౌల్ట్రీ ఫామ్ పై పోలీసులు దాడి చేసి 1762 లీటర్ల లిక్కర్ను స్వాధీనం చేసుకున్నట్లు దీన్ని విలువ సుమారు 19లక్షల, 30 వేల రూపాయల ఉంటుందని డీసీపీ నరసింహారెడ్డి తెలిపారు. జైపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యాదయ్య, రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిమిత్తం మద్యం తెచ్చారన్న విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు జరిపి అక్రమంగా నిల్వచేసిన మధ్యాన్ని స్వాదినం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా మధ్యము అమ్మినా, తరలించిన, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా మండలంలో నాలుగు సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు, ఆయా గ్రామాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టి అదనంగా పోలీస్ సిబ్బందిని రప్పిస్తున్నట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు, తలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ఎఫ్ఎస్టి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

## ★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః రాష్ట్ర శాసనసభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటిస్తున్నామని ఈ విషయంలో జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, కు మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపినారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... తమరి సూచనల ప్రకారం ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సువిధ యాప్లో ఇప్పటి వరకు వచ్చినవన్నీ పూర్తి చేశామని ఎలాంటి



పెండింగ్ లేకుండా చూస్తున్నామని ఈ విషయంలోఆర్వోలతో మానిటరింగ్ చేయడం జరుగుతుదని వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కు వివరించారు. అలాగే జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి ఓటర్ల జాబితా వివరాలను అందజేస్తున్నామని వీడియో కాన్ఫరెన్స్లో వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్కు సంబంధించి ముందస్తుగానే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని అందుకు సంబంధించి ప్రతి రోజూ నివేదిక తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నాము అని తెలిపినారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎమ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్లో తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి కృష్ణారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వంశీమోహన్. జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణంలో 40లక్షలు స్వాధీనం

- పూర్తి విచారణ జరుపుతున్నాం.. : పోలీస్‌లు
- టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి వెల్లడి



డబ్బులు స్వాధీనం చేసుకున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః తాండూరు పట్టణంలో మంగళవారం నాడు నలభై లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్న ట్లు తాండూరు టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బస్ స్టేషన్ సమీపంలోని నుంచి ఇద్దరు వ్యక్తులు ఒక్క బైక్ పై స్పీడ్‌గా వెళుతుండగా అనుమానం వచ్చి తనిఖీ చేయగా డబ్బులు ఉండడంతో స్టేషన్ కు రప్పించారు.

ఈ డబ్బులను లెక్క బెట్టగా నలభై లక్షల రూపాయలు ఉన్నట్లు గుర్తించినట్లు సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. డబ్బు లు కలిగిన వ్యక్తులను విచారించగా పెద్ద మూల మండలం మరేపల్లిలోనీ కాటన్ మిల్లుకు సంబందించిన డబ్బులు ఉన్నట్లు వారు చెప్పినట్లు సిఐ తెలిపారు. ఈ డబ్బులను ఎక్కడికి తరలిస్తున్నారని ఆరా తీస్తున్న ట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన నగదును స్క్రీనింగ్ కమిటీ సభ్యులకు అప్పగించినట్లు సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## అనురాగ్ యూనివర్సిటీలో డేటా స్ట్రక్చర్‌పై వర్క్ షాప్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్‌యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ఇ-బ్లాక్ ఆడిటోరియంలో అబ్దుల్ భారీ ద్వారా డేటా స్ట్రక్చర్లపై ఒకరోజు వర్క్ షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ భారీ మాట్లాడుతూ... కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో 20 సంవత్సరాల అనుభవం తనకు ఉన్నట్లు తెలిపాడు. 3వేల మందికి పైగా విద్యార్థులకు విశ్వవిద్యాలయ స్థాయిలో అనేక కోర్సులను భోదించడం జరిగిందన్నారు. డేటా అంటే ఏమిటి మేము డేటీ స్ట్రక్చర్లను ఎలా సృష్టిస్తాము మరియు సాఫ్ట్ వేర్ పరిశ్రమలో డేటా స్ట్రక్చర్లు ఎలాంటి పాత్ర పోషిస్తాయి అనే విషయాలను ఆయన వివరించారు. ఈ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఈ డీన్ డాక్టర్. జి. విష్ణుమూర్తి, వర్క్షాప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బివివి శివప్రసాద్, సీఎస్ఈ విభాగానికి సంబంధించిన అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి, మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం...

- మొదటి నంబర్ కారు గుర్తుకే ఓటు వేయండి భారి మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్



మర్పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్21)ః డాక్టర్ మెతుకు ఆనంద్ ను మరోసారి ఆశీర్వదించండి, మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు.మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మొదటి నంబర్ కారు గుర్తుకే ఓటు వేయండి ఆనంద్‌ను భారి మెజారిటీతో గెలిపించండి అంటూ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వారంటి లేని కాంగ్రెస్ గ్యారంటిలను ప్రజలు నమ్మరు

రాష్ట్ర మంత్రి పి.మహేందర్‌రెడ్డి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 21): వారంటి లేని కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్, పోలెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్‌కు ఓటేద్దామా, 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేసి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి

## వజ్రేష్‌ని గెలిపిస్తాం : కాంగ్రెస్ నాయకుడు భరత్ సింగ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ... కాంగ్రెస్ నాయకుడు భరత్ సింగ్ ఆధ్వర్యంలో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన వస్తుంది. మున్సిపల్ లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం జోరుగా సాగుతుంది. మంగళవారం మన్సిపల్ లోని వివిధ వార్డులలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు భరత్ సింగ్ ఆధ్వర్యంలో నాయకులు ఓటర్లను కలుస్తూ చెయ్యి గుర్తుకు ఓటేయాలని కోరారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజారితో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వెంకటాపూర్ వంశరాజ్ సంఘం, ఆటో యూనియన్ సభ్యులు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 21): వె ంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ గ్రామ వంశరాజ్ సంఘం, ఆటో యూనియన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం బొడుప్పల్‌లోని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ నివాసంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి వజ్రేష్ యాదవ్ ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో వంశరాజ్ సంఘం నుండి అధ్యక్షులు పబ్బల స్వామి, సుధాకర్, మల్లేష్, పోచయ్య, మల్లేష్, సోమన్ బాలరాజు, సోమన్ మల్లేష్, బాలరాజు, రాజు, బిక్షపతి, భాను, ఆటో యూనియన్ నుండి నందు, క్రాంతి, ఐలేష్, శంకర్, సత్తయ్య, నర్సింహ్మా, కృష్ణ, రాము, మల్లేష్, సుధాకర్, రవి, కృష్ణ, బాలకృష్ణ, రాజు, నాగరాజు, పోచయ్య ఉన్నారు.

# బీజేపీ గెలుపు ఖాయం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు21): బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ గెలుపు ఖాయామని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు టి యాధిష్ , నాగారం ఎంపీటీసీకుండె వెంకటేష్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని పులిమక్త గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షులు మంద యాదగిరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ కమలం గుర్తు పై ఓటు వేసి అందెలను గెలిపియాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడ డబుల్ బెడ్ రూం ,దళిత బంధు ఇవ్వలేదని అన్నారు.బీజేపీ గెలిచిన తర్వత ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో దేశ్యానాయక్, తవిటి శ్రీనివాస్,సతీష్,రాజు, బాలరాజ్,నర్సింహ్మా, రాజు, సందీప్,భాస్కర్,శివ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉంది ?

▶▶ భారాస పాలనలో తెలంగాణ అప్పుల పాలు ▶▶ ఒక్క అవకాశం కల్పించండి...అహర్నిశలు మీసేవకుడిగా పనిచేస్తా ▶▶ భాజపాతోనే భవిష్యత్తుబీజేపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మైలార్ దేవులపల్లి డివిజన్, శంషాబాద్ టౌన్ లో రోడ్ షో తో పాటు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేస్తున్న అవినీతి అక్రమాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అంతకుముందు రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలీపురం,అత్తాపూర్,రాంబాగ్ తదితర ప్రాంతాలకు చెందిన వందలాదిమంది యువకులు బీజేపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ...అధికారమే అండగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూదోపిడీలకు పాల్పడి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. గడిచిన మూడు సార్లు ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ ను ఎన్నుకుని రాజేంద్రనగర్ ప్రజలుమోసపోయారన్నారు. గత పదేళ్ల నుంచి రాజేంద్రనగర్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు కాదు కదా గెలిస్తే ఆరుగురు ఎమ్మెల్యేలను కూడా కాపాడుకోలేదన్నారు. అవినీతిని,అసమర్థత పాలన అంతం కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. డిసెంబరు 3వ తేదీన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంటికే వెళ్లవలసిందేనన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి భారాస ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. దేశం,రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటుంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల తెలంగాణ రాష్ట్రం,మన నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆదరించారని,ఈ మారు కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని, సుస్థిర పాలన కోసం భాజపాను గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు,కేంద్రం అందిస్తున్న నిధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిరుద్యోగులకు, రైతులకు,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే ఖచ్చితంగా బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రసంగించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని వంచించారని విమర్శించారు. కొత్త పెన్షన్ల ఊసే లేదన్నారు. అమలైన పథకాల్లోనూ అవినీతి రాజ్యమేలిందన్నారు. దళితబంధు,బీసీలకు ఇచ్చే పథకాల్లో అధికార పార్టీ నాయకులు వాటాలు దండుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్,భారాసలు ఒకే కోవకు చెందినవని,వారికి ఓటు వేస్తే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టేనన్నారు. దేశం,ప్రజల కోసం పాటుపడేది కేవలం భాజపా మాత్రమేనన్నారు. బీద ప్రజలకు ఉచితంగా బియ్యం అందిస్తున్న ఘతన మోదీదేనన్నారు. మేకిన్ ఇండియా ద్వారా దేశంలోని యువతకు ఉపాధి కల్పించి, స్వావలంబనకు కృషి చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో ఆగమాగమైందన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. భాజపా అధికారంలోకి వస్తే ప్రతి ఇంట్లో ఇద్దరు వృద్ధులకు పింఛను ఇస్తామన్నారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే బీసీ సీఎం చేస్తామని మోదీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వం అవినీతి, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కాంగ్రెస్, భారాస ఒక్కటేనని, అధికారంలో ఉన్న చోట అవినీతిమయమేనన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం ఏం చేసేదీ వివరించారు. భాజపా అభ్యర్థును ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేశారన్నారు. కేసీఆర్ ప్రజలను పీల్చుకుతింటున్నారని,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమీ మిగలదన్నారు. భాజపాను అధికారంలోకి తీసుకొస్తే బీసీ నేత సీఎం అవుతారని,ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. బడుగు,బలహీనవర్గాల రాజ్యం వస్తుందన్నారు. భారాస ప్రభుత్వం రాజేంద్రనగర్ ప్రజలకు చేసిందేమిలేదన్నారు.

# అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలి

▶▶ రాజేంద్రనగర్ భవిష్యత్తు మార్చే ఎన్నికలు ▶▶ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలుకాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):అవినీతికి పాల్పడిన భారాస ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు ఏకం కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాం గ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్,శివరాంపల్లి డివిజన్లలో రోడ్ షోతో పాటు పరిసర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు రాజేంద్రనగర్ డివిజన్ టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలత మహాత్మా తన అనుచర వర్గంతో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కస్తూరి నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...పదేళ్ల కాలంలో భారాస ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓట్ల కోసం మరోసారి వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ కల్పనకే మొదటి ప్రాధాన్యం అన్నారు. ప్రభుత్వ భూములను భారాస సర్కారు అమ్ముకుందని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు అమరవీరుల కుటుంబాలను విస్మరించిందని మండిపడ్డారు. ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారని, ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతే తమ పార్టీ ధ్యేయమన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన భారాస సర్కారు ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తుంటే బాధేస్తోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు రాజేంద్రనగర్ భవిష్యత్తును మార్చేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో టీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయకపోగ ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేశామని ప్రగల్భాలు పలకడం పరిపాటిగా మారిందన్నారు. పేదల కష్టాలను తెలుసుకున్న సోనియాగాంధీ ఆరు గ్యారంటీ పథకాలను తీసుకొచ్చారన్నారు. హస్తం పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనం నారాయణరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,పార్టీ నాయకులు కృష్ణమాచారి, రాదే శ్యామ్,శివ ముదిరాజ్ ,ఝాన్సీ ,కోరని శ్యామ్, మహమ్మద్ ఇస్మాయిల్ ,మన్నే నర్సింగరావు,కిరణ్ యాదవ్,ఉమామహేశ్వరి,అంశమ్మ,వినోద్ చారి ,పెంద్యాల శ్రీధర్,కోరని నరేందర్ ,కోరని కుమార్ ,నాగమణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదు...

మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 21); భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఎన్నికల అప్పుడు ప్రతిపక్ష పార్టీ నేతలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ లో రెండు మూడు డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 30న జరిగే ఎన్నికలు ఈవీఎంలలో మూడో నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా అనేకమంది మహిళలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి అధ్యక్షుడు, కార్పొరేషన్ కార్పొరేటర్లు, శ్రీపాల్ రెడ్డి, నాగేందర్ గౌడ్, మహిళలుపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

★మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 21); భారత రాష్ట్ర సమితి పార్టీ ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని తాను శాసనసభ్యుడిగా గెలిస్తే యువతకు ఉపాధి కల్పిస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం మాదాపూర్ గ్రామంలో కొలనుగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కే ఎల్ ఆర్ మాట్లాడారు.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. పేదలకు సంక్షేమాన్ని అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని చెప్పారు. రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, షాపులలో 9 రకాల వస్తువుల అందజేత లాంటి పథకాలు తమ మేనిఫెస్టోలో ప్రకటించామని అవి అమలు చేసి చూపిస్తామని అన్నారు. అదేవిధంగా కొలనుగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కిచెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో లోకల్ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఎల్లప్పుడు మీ సేవ చేసుకోవడానికి అవకాశం ఇవ్వండి అని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని అన్నారు. కేసీఆర్ దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందులు ఇస్తానని అందరికీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు . ఈ పథకాలు అందిన వారు మాత్రమే బి ఆర్ ఎస్ కు ఓటు వేయాలని మిగిలిన వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చిందని తిరిగి తెలంగాణలో రేవంత్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ పాలన రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, సరి కొండ మల్లేష్, సరి కొండ పాండు, అఫ్జల్ బేగ్ , అజీజ్, రాకేష్ గౌడ్, నరసింహ, వెంకటేష్ గౌడ్, వివిధ గ్రామస్తులు, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో దోచుకో- దాచుకో సిస్టమ్ నడుస్తుంది

**-అభివృద్ధి పేరుతో వందల కోట్లు దోచుకున్నారు -అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం -ఎన్నికల ప్రచారంలో కేఎల్ఆర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్21): మహేశ్వరంలో బిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు చేసి ఇష్టారాజ్యంగా దోచుకోని దాచుకుంటున్నారని అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తో కలిసి రంగనాయకుల కాలనీ,మామిడిపల్లి, సుల్తాన్ పూర్, బాలాజీ నగర్, మల్లాపూర్ లో రోడ్ షోతో పాటు కాలనీలో ప్రచారంలో పాల్గొన్నారు.ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ.. మహేశ్వరంలో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలను ఉద్దేశించి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో సబండవర్గాలు గోసపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సబితమ్మ బిఆర్ఎస్ లో చేరి కాంగ్రెస్ కు ద్రోహం చేసిందన్నారు. బిఆర్ఎస్ నాయకురాలు సబితా రెడ్డి పాలనలో ఎక్కడ చూసినా కబ్జాలు సెటిల్మెంట్ ల దందా కొనసాగుతుందని, చెరువుల సుందరీకరణ పేరుతో చెరువులకే శఠగోపం పెడుతుందని ఆయన ఎద్దేవా చేశారు.అభివృద్ధి పేరుతో వందల కోట్లు దోచుకున్నారని,ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ప్రకటనతో మహేశ్వరంలో సబిత రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు.త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అధికారంలోకి రాగాన అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామన్నారు.మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో నేను చేసి చూపిస్తానని అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పులే తప్ప ఎవరికి ఒరిగిందేమీ లేదన్నారు.మద్యం,డబ్బులతో బిఆర్ఎస్ మభ్య పెట్టాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో కెసిఆర్ ను,మహేశ్వరంలో సబితమ్మను గద్దె దించడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలు అమలు పరుస్తామన్నారు.ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, ఆదిల్లా జంగయ్య, భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పై మరోసారి గులాబీ జెండా ఎగరాలి : పోరెడ్డి ధర్మారెడ్డి,పలుగు చెరువు మహేష్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):కేసీఆర్ చల్లని చూపుతోనే రాజేంద్రనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి ధర్మారెడ్డి,పలుగు చెరువు మహేష్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ఉప్పర్ పల్లి ,నాయుడు కాలనీ,న్యూ ఫ్రెండ్స్ కాలనీ,గౌతమ్ నగర్ లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రజలను ఉద్దేశించి పోరెడ్డి ధర్మారెడ్డి,పలుగు చెరువు మహేష్ లు మాట్లాడుతూ...మరోసారి రాజేంద్రనగర్ పై గులాబీ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. సేవకుడిగా,రక్షకుడిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పనిచేస్తున్నాడని నాలుగోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.కేసీఆర్ను మూడవ సారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో ధర్మాన్ని గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయాలకే పరిమితమైందన్నారు.మరోసారి ప్రకాష్ గౌడ్ కు అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు.వేల కోట్ల రూపాయలతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తే కళ్ళుండి చూడలేని కబోతులు కాంగ్రెస్ బిజెపి పార్టీలని మండిపడ్డారు.మంది మార్బలం ఏసుకొని వీధుల్లో తిరుగుతే చేసిన అభివృద్ధి కంటికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ బిజెపి నాయకులరా ఖబర్దార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన అభివృద్ధి పనులు కళ్ళు తెరిచి చూస్తే కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల జాన్ పాల్,యాదమ్మ యాదవ్,సుజాత గౌడ్,సుమలత,నరేష్ యాదవ్,సాయి మల్లిక్,రఘు ముదిరాజ్,పట్నం నరేష్,రజిని కాంత్ గౌడ్,నందిగామ నర్సింహా ,బండ్ల నరేందర్,రాజు గౌడ్,కాటి దేవేందర్,శ్రీవర్ధన్ రెడ్డి,ఉమర్,మాధవులు,రంజన్,డాక్టర్ సంజయ్, రఘు, రాజేష్, మహేందర్,విశాల్,సురేష్,కిశోర్,శ్రీనివాస్,మణికంత,రాఘవేంద్ర,రజియా,చంద్ర కళ,కళమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే అన్నివర్గాల ప్రజల అభ్యున్నతి

**★మాజీ ఎంపిపి శివశంకర్గౌడ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన చేగూర్ బిఆర్ఎస్ నాయకులు**

**★కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యం : మాజీ ఎంపిపి శివశంకర్గౌడ్**





నందిగామ, మేజర్న్యూస్ (నవంబర్ 21): కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే అన్నివర్గాల ప్రజల అభ్యున్నతి సాధ్యపడుతుందని మాజీ ఎంపిపి శివశంకర్గౌడ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధ విధానాలతో గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంగా ప్రజలంతా వేదనకు గురవుతున్నట్లు , ప్రజలంతా ఈ ఎన్నికల్లో నియంత పాలకులకు గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా వున్నారని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంగళవారం మాజీ ఎంపిపి శివశంకర్గౌడ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి ఆయన కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శివశంకర్గౌడ్ మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లికి మద్ధతు పలుకుతున్నారని, ఈనెల 30న జరిగే ఓటింగ్లో వీర్లపల్లి శంకర్ 30వేల మెజార్టీని దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ అన్నివర్గాల అభ్యున్నతికై ప్రకటించిన 6 గ్యారెంటీలతో కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలన్నింటిని తూచా తప్పక అమలుచేయడం జరుగుతుందని మాజీ ఎంపిపి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్లో చేరిన చేగూర్ గ్రామ నాయకులు, కార్యకర్తలు మల్లాపురం సామెల్ , మల్లాపురం ప్రభాకర్ , పబ్బే శివ తదితరులతో పాటు కార్యక్రమంలో వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, ఎల్లికట్టు కృష్ణయ్య, పబ్బే మల్లేష్ , సోలిపేట్ శ్రీను గౌడ్ , పబ్బే నరేందర్, భాస్కర్, పబ్బే ప్రవీణ్, సాయికిరణ్ గౌడ్, నర్సింగ్ రావు , మహేష్ గౌడ్, పంపి రమేష్ , మల్లాపురం లాటు , కందాడ రమేష్ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా షాద్నగర్లో వీర్లపల్లి శంకర్ ఘనవిజయం తథ్యం

**– కాంగ్రెస్ ఓబిసిసెల్ అధ్యక్షులు వడ్డే శేఖర్**



కొత్తూరు, మేజర్న్యూస్ (నవంబర్21): పాలక ప్రభుత్వాల అసమర్ధ విధానాలను ఎండగడుతూ పదవులతో నిమిత్తం లేకుండా అనునిత్యం ప్రజల సమస్యలపై ఉధ్యమించిన షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్కే నియోజకవర్గ ప్రజలంతా మద్ధతు పలుకనున్నట్లు కాంగ్రెస్ ఓబిసిసెల్ అధ్యక్షులు వడ్డే శేఖర్ అన్నారు. ఎవరెన్ని కుట్రలు సాగించినా ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్లో ప్రజలంతా చేతిగుర్తుకు ఓటేసి వీర్లపల్లిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తూర్ మండల కేంద్రంలో వడ్డే శేఖర్ మంగళవారం మేజర్న్యూస్తో మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలంతా కాంగ్రెస్ను ఆధరించి బ్రహ్మరథం పడుతున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 6 గ్యారేంటీలతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టో పట్ల ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు.

## బిజెపి శ్రేణుల ఎన్నికల ప్రచారం..!!

**పథకాల పేరుతో మోసం.!బిజెపి సీనియర్ నాయకులు సామ నరేందర్ రెడ్డి**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు సామ నరేందర్ రెడ్డి శివరాంపల్లి పరిసర బస్తీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఎన్నికలలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడం వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని ఎన్నికలలో శాసనసభ నియోజకవర్గంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ పై కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మి మోసపోవద్దని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ధర్మబద్ధంగా ప్రజలను పాలించలేదని నేడు ధర్మ కోసం పుట్టిన భారతీయ జనతా పార్టీ ప్రజలను నీతి నిజాయితీగా పాలించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు విసిగిపోయారని,భాజపాతోనే మార్పు సాధ్యమన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్కు మాటలు చెప్పడం తప్ప, చేతలు ఉండవని, ఆయనను నమ్మి మోసపోవద్దని అన్నారు.ఎమ్మెల్యే నిర్లక్ష్యంతోనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందని ద్రాక్షలా మారాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జి, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మి మోసపోవద్దు : మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 21):బీఆర్ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్,బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మి మోసపోవద్దని మైలార్ దేవులపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ కోరారు.మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మైలార్ దేవులపల్లి డివిజన్ లక్ష్మీగూడ, వాంబే కాలనీ , రాజీవ్ గృహకల్ప హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర బస్తీలో గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడు కు మరోసారి మద్దతు పలకాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.ఈ సంద.ర్భంగా టి.ప్రేమ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు ఏదో ఒక రీతిలో అందాయని చెప్పారు. పంటలకు పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకంతో రైతన్నలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్న రాష్ట్రాన్ని ఆ బాధలు లేకుండా చేశారని చెప్పారు. సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే బీఆర్ఎస్ కే ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కావాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆడికి అర్జున్ , నర్సింగ్ ముదిరాజ్ ,రఘు సాగర్,కుమ్మరి శంకరయ్య, బల్గూరి శ్రీనివాస్ సాగర్, ఆడికే శ్రీశైలం, ఆడికే సురేష్ తదితరులు పాల్గొన్నారు.